

ఆలపాటి రాజా విజయభేరి



విజయకేతనం చూపుతున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్, చిత్రంలో కూటమి నాయకులు

'కూటమి'కే జైకొట్టిన ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రులు

కేఎస్ లక్ష్మణరావుపై 82,230 ఓట్లతో రాజేంద్రప్రసాద్ గెలుపు

- మొత్తం సాధించిన ఓట్లు 1,45,057
- ఉమ్మడి కృష్ణాలోనూ తిరుగులేని ఆధిక్యం
- రాజధాని అభివృద్ధికే యువత మొగ్గు

కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపర్చిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయభేరి మోగించారు. సమీప ప్రత్యర్థి, పీడీఎఫ్ బలపర్చిన అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావుపై 82,230 ఓట్ల మెజారిటీ సాధించారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలోనూ తిరుగులేని ఆధిక్యత ప్రదర్శించారు. అమరావతి రాజధాని ప్రాంతం అభివృద్ధికే యువత మొగ్గుచూపినట్టు ఈ ఫలితాలు రుజువు చేశాయి.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆద్యంతం కూటమి బలపర్చిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ హవానే కొనసాగింది. తొలి రౌండ్ నుంచే ఆధిక్యం ప్రదర్శించిన ఆయన 82,230 ఓట్ల మెజారిటీతో సమీప ప్రత్యర్థి, పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావుపై తిరుగులేని విజయం సొంతం చేసుకున్నారు. ప్రతి రౌండ్‌లోనూ భారీ మెజారిటీని సాధించారు. ఆలపాటి ఘన విజయంతో ఉమ్మడి కృష్ణాజిల్లాలో టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి.

వ్యూహాత్మకంగా అడుగులు

అమరావతి రాజధాని ప్రాంతంలో జరుగుతున్న అత్యంత ప్రతిష్ఠాత్మక ఎన్నికలు కావటంతో కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. విజయమే లక్ష్యంగా శ్రేణులకు దిశానిర్దేశం చేసింది. అందుకు అనుగుణంగానే క్షేత్ర స్థాయిలో నేతలు, కార్యకర్తలు పనిచేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటి నుంచే టీడీపీ అధిష్టానం తమ నాయకులను అప్రమత్తం చేసింది. ప్రధానంగా ప్రజా ప్రతినిధులపై కీలక బాధ్యతలను పెట్టింది. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నామినేటెడ్ పదవులు పొందిన వారు ఇలా ప్రతి ఒక్కరికీ ఆయా ప్రాంతాల్లో బాధ్యతలు అప్పగిస్తూ భాగస్వాములను చేసింది. జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో పార్టీ నాయకత్వానికి పోల్ మేనేజ్‌మెంట్ బాధ్యతలను అప్పగించింది. నూరు శాతం పార్టీకి చెందిన వారి ఓట్లు పడేలా చర్యలు తీసుకుంది. పట్టభద్ర ఓటర్లను చేర్పించటంలోనూ టీడీపీ శ్రేణులు విజయవంతమయ్యాయి. ఓట్లను చేర్పించటం ఒక ఎత్తు అయితే నూటికి నూరు శాతం ఓట్లు వేయించగలిగేలా పోల్ మేనేజ్‌మెంట్‌ను చాలా చక్కగా నిర్వహించింది. మంత్రి నారా లోకేశ్ వార్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. వార్ రూమ్ ద్వారా లోకేశ్ ఎంతో పకడ్బందీగా పోల్ మేనేజ్‌మెంట్‌ను నిర్వహించారు. దీంతో కూటమి శ్రేణుల ప్రతి ఓటు నమోదైంది.

వైసీపీకి బుద్ధి చెప్పాలన్న కసితోనూ..

ఈ ఎన్నికల్లో వైసీపీ తన అభ్యర్థిని నిలపకపోయినా.. పీడీఎఫ్ అభ్యర్థికి అంతర్గతంగా మద్దతు తెలిపింది. అమరావతి రాజధాని విధ్వంసానికి ఒడిగట్టిన జగన్ పార్టీ పీడీఎఫ్ అభ్యర్థికి పరోక్షంగా మద్దతు తెలపడం కూడా పట్టభద్ర ఓటర్లలో కసిని రేపింది. అమరావతి రాజధాని ప్రాంతంలో కీలకమైన స్థానాన్ని కోల్పోతే ప్రత్యర్థికి బలం ఇచ్చినట్టు అవుతుందన్న ఉద్దేశ్యంతో కూడా పట్టభద్ర ఓటర్లు తమ విస్పష్ట తీర్పును ఇచ్చారన్నది స్పష్టంగా కనిపిస్తోంది. ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు తిరుగులేని మెజారిటీని ఇవ్వడం ద్వారా వైసీపీకి పట్టభద్రులు పరోక్ష సంకేతాలు పంపినట్లుగా కూడా అర్థం చేసుకోవాల్సి వస్తోంది. వైసీపీ ఈ ఎన్నికల్లో పోటీలో ఉండకపోవటంతో పెద్దగా ఓట్లను కూడా చేర్పలేదు. ఓటింగ్‌లో కూడా పెద్దగా పాల్గొనలేదని సమాచారం. జగన్ వైఖరిలో ఇప్పటికీ మార్పు రావటం లేదన్న కారణంతో వైసీపీకి చెందిన వారు కూడా కూటమి బలపర్చిన అభ్యర్థికి ఓట్లు వేసినట్లుగా తెలుస్తోంది.

కూటమి స్ఫూర్తికి నిదర్శనం

కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ కలిసికట్టుగా పనిచేశాయనడానికి ఈ విజయమే నిదర్శనంగా నిలుస్తోంది. కూటమి నేతల స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో ఆయా పార్టీల శ్రేణులు కదిలాయి. టీడీపీ శ్రేణులతో కలిసి పోల్ మేనేజ్‌మెంట్‌ను ముందుకు తీసుకువెళ్లటంలో కూటమి భాగస్వామ్య పక్షాలు కూడా కృషి చేశాయి.

మొదటి ప్రాధాన్యతలోనే..

ప్రత్యర్థికి ఎక్కడా అవకాశం ఇవ్వకుండా మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులోనే ఆలపాటి రాజేంద్రప్రసాద్ భారీగా ఓట్లను సాధించారు. దీంతో మొదటి రౌండ్ నుంచే ఆయన మెజారిటీ ప్రత్యర్థిని కోలుకోలేని విధంగా దెబ్బతీసింది. మొత్తం తొమ్మిది రౌండ్లకు గాను మొదటి రౌండ్‌లో 17,194, రెండో రౌండ్‌లో 17,527, మూడో రౌండ్‌లో 16,722, నాలుగో రౌండ్‌లో 16,236, ఐదో రౌండ్‌లో 16,916, ఆరో రౌండ్‌లో 17,028, ఏడో రౌండ్‌లో 16,477, ఎనిమిదో రౌండ్‌లో 16,900, తొమ్మిదో రౌండ్‌లో 10,087 ఓట్లు చొప్పున సాధించి మొత్తంగా 1,45,057 ఓట్లను కైవశం చేసుకున్నారు.

'పంకాజ్'తో ఆక్వాకు ముప్పు!

- పంట కాలువలోకి వదులుతున్న వ్యర్థ నీరు
- చనిపోతున్న చేపలు.. ఆందోళనలో ఆక్వా రైతులు
- పట్టించుకోని అధికారులు.. స్పందించాలని ఎమ్మెల్యేకు వినతి



దోసపాడు పంట కాలువలోకి పంకాజ్ చేపల చెరువుల వ్యర్థ నీరు వదలడంతో చనిపోయిన చేపలు

నందివాడ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో 30 ఎకరాల్లో పంకాజ్ పేరుతో చెరువులు ఉన్నాయి. పంకాజ్ యజమానులు చేపలు పెంచేందుకు కోళ్ల వ్యర్థాలు, హోటళ్లలో మిగిలిపోయిన ఆహారం ఎక్కువగా వినియోగిస్తున్నారని సమాచారం. దీంతో ఈ చెరువుల్లోని నీరు కలుషితమవుతున్నాయి. ఆ కలుషిత వ్యర్థ నీరు మురుగు కాలువల్లోకి వదలాల్సి ఉంటే పంట కాలువలోకి నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగా వదులుతున్నారు. మంగళవారం దోసపాడు పంట కాలువలోకి పంకాజ్ చేపల చెరువుల్లోని వ్యర్థ నీటిని వదిలారు. రంగుమారి దుర్వాసన వస్తున్న ఈ నీటి వల్ల పంట కాలువలోని చేపలు చనిపోయాయి. దీంతో సమీప ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ దోసపాడు కాలువలోకి ఎత్తిపోతల పథకం ద్వారా నీరు వస్తుందని, ఆ నీటినే తమ చెరువులకు పెట్టుకుంటామని చెబుతున్నారు. పంట కాలువను విషతుల్యం చేస్తున్నా సంబంధిత అధికారులు, నీటి సంఘం ప్రతినిధులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలువ ద్వారానే గ్రామాల్లోని మంచినీటి చెరువులు నింపుతారని చెబుతున్నారు. మండలంలో ఆక్వా సాగు 75 శాతం వరకు ఉందని, ఎక్కువశాతం మందికి పంట కాలువే ఆధారమని పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా ఆక్వా రైతు కుమార్ రాజు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి అరిపిరాల నుంచి రామాపురం వరకు సుమారు 700 ఎకరాల రొయ్యల చెరువులు లీజుకు చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ పరిస్థితి ఎక్కడా లేదన్నారు. ఏది మురుగు కాలువో, ఏది పంట కాలువో తెలియడంలేదన్నారు. కోట్లు పెట్టుబడి పెట్టి అరచేతితో ప్రాణాలు పెట్టుకుని ఆక్వా సాగు చేస్తున్నామని వివరించారు. ఇప్పటికైనా గుడివాడ నియోజకవర్గ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్పందించి ఈ మండలంపై ప్రత్యేక దృష్టి పెట్టి పంట కాలువల్లోకి వ్యర్థ నీరు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మండలంలోని ఆక్వా రైతులు కోరుతున్నారు.

మెట్రోకు భూమి సేకరించండి

- కలెక్టర్ లక్ష్మీశకు ప్రభుత్వం ఆదేశాలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): విజయవాడ మెట్రో ప్రాజెక్టు మొదటి దశ పనులకు అవసరమైన భూములను తక్షణం సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం కలెక్టర్ లక్ష్మీశను ఆదేశించింది. ఫేజ్-1లో గన్నవరం నుంచి ఎన్‌హెచ్-16 మీదుగా రామవరప్పాడు రింగ్ రోడ్డు, ఏలూరు రోడ్డు మీదుగా రైల్వేస్టేషన్, పీఎన్‌బీఎస్ వరకు మెట్రో స్టేషన్లకు, పీఎన్‌బీఎస్ దగ్గర ప్రధాన స్టేషన్‌కు, కేసరపల్లిలో కోచ్ డిపోలకు 100 ఎకరాల భూములు అవసరమని ఇంతకుముందు ఏపీ మెట్రోరైల్ కార్పొరేషన్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించారు. దీనిపై ప్రభుత్వం ఇంతకుముందే భూ సేకరణకు సంబంధించి చర్యలు తీసుకోవాలని మౌఖిక ఆదేశాలు ఇచ్చింది. ఆ తర్వాత ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏపీఎంఆర్‌సీఎల్) ఎండీ ఎన్‌పీ రామకృష్ణారెడ్డితో కలెక్టర్ లక్ష్మీశ భేటీ అయ్యారు. భూ సేకరణ ఎంతమేర చేయాలో తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. దీంతో మెట్రో మొదటి దశ పనులకు అవసరమైన భూములను సేకరించేందుకు జిల్లా యంత్రాంగం అడుగులు వేయనుంది. భూ సేకరణ నోటిఫికేషన్‌ను త్వరలోనే వెలువరించనుంది. భూ సేకరణకు సంబంధించి గతంలోనే మార్కింగ్ పనులు ఇప్పటికే చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా నూరుశాతం నిధులు రాబట్టి, తద్వారా పనులు చేయించాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉంది. కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం వచ్చేలోపే ఇటీవల రాష్ట్ర బడ్జెట్‌లో మెట్రోకు రూ.50 కోట్లు కేటాయించింది. దీనిని బట్టి మెట్రో మొదటి దశ పనులను శరవేగంగా ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది.

7న పవన్ గన్నవరం రాక

స్వర్ణ పంచాయతీ వెబ్‌సైట్ ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం 6లో

పచ్చళ్లు, సబ్బులు కొనాల్సిందే!

డ్వాక్రా సంఘాల సభ్యులపై డీఆర్‌డీఏ, మెప్మా వత్తిడి

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని డ్వాక్రా సంఘాల సభ్యులను తాము సూచించిన సంస్థ నుంచి పచ్చళ్లు, సబ్బులు, ఇతర నిత్యావసరాలను కొనుగోలు చేయాలని డీఆర్‌డీఏ, మెప్మా అధికారులు తీవ్రస్థాయిలో వత్తిడి తెస్తుండటం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. డ్వాక్రా సంఘాలను పర్యవేక్షించే ఆర్‌పీలు, బుక్ కీపర్‌లకు ఈ బాధ్యతలు అప్పగించారు. లక్ష్యాలను నిర్దేశించి పూర్తి చేయాలని ఒత్తిడి తెస్తున్నారు. పచ్చళ్లు, సబ్బులు కొనుగోలుకు మహిళలు ముందుకు రావడంలేదని చెబుతున్నా వినిపించుకోకుండా బెదిరింపులకు దిగుతున్నట్లు సమాచారం. డ్వాక్రా సంఘాల సభ్యులు ఆన్‌లైన్‌లో సబ్బులు, పచ్చళ్లు కొనాల్సిందేనని స్పష్టం చేస్తున్నట్లు తెలిసింది. దీంతో దిక్కుతోచనిస్థితిలో ఆర్‌పీలు, బుక్ కీపర్‌లు ఉన్నారు.

- వావ్ జెనీ యాప్ ద్వారా బుక్ చేయాలని సూచన
- ఆర్‌పీలు, బుక్ కీపర్‌లకు టార్గెట్లు.. పూర్తి చేయాలని ఆదేశాలు
- కొనుగోలుపై ఆసక్తి చూపని డ్వాక్రా సంఘాల సభ్యులు
- దిక్కుతోచనిస్థితిలో ఆర్‌పీలు, బుక్ కీపర్‌లు
- సర్వత్రా వ్యక్తమవుతున్న విమర్శలు



ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం: జిల్లావ్యాప్తంగా డీఆర్‌డీఏ ద్వారా 48,700 డ్వాక్రా సంఘాలు నడుస్తున్నాయి. మెప్మా ద్వారా పట్టణ ప్రాంతాల్లో మరో తొమ్మిది వేలకుపైగా డ్వాక్రా సంఘాలు ఉన్నాయి. వావ్ జెనీ యాప్‌లో సబ్బులు, పచ్చళ్ల కొనుగోలు చేసేందుకు డ్వాక్రా సంఘాల సభ్యుల నుంచి నగదు వసూలు చేయాలని ఆర్‌పీలు, బుక్‌కీపర్‌లకు ఆదేశాలు ఇచ్చారు. వీటి కొనుగోలుకు ఆన్‌లైన్‌లో లాగిన్ కావాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారు. ఎంతమేర సరుకును కొనుగోలు చేస్తున్నారో, ఆర్డర్‌లు ఎంతమేర పెట్టారో లెక్కలు చెప్పాలని వివరాలు కోరుతున్నారు. ఉదాహరణకు మచిలీపట్నం మునిసిపల్ కార్పొరేషన్‌లో 3,600 డ్వాక్రా సంఘాలు ఉన్నాయి. 36,000 మందికిపైగా సభ్యులు ఉన్నారు. వీరు సబ్బులు, పచ్చళ్లలో ఏదో ఒకటి కొనుగోలు చేయాలని, అందుకు అవసరమైన నగదును సభ్యుల నుంచి కట్టించాలని ఆర్‌పీలపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తున్నారు. కొందరు ఆర్‌పీలు ఈ పని మావల్ల కావడం లేదని, డ్వాక్రా సంఘాల సభ్యులు ఈ వస్తువులను కొనుగోలు చేసేందుకు ముందుకు రావడం లేదని చెప్పినా పట్టించుకునే స్థితిలో మెప్మా అధికారులు లేరు. గతంలో మెప్మా పీడీ స్థాయి అధికారి ఆర్‌పీలతో అసలు మాట్లాడేవారు కాదని, పురపాలక సంఘాల్లో పనిచేసే అధికారులకు తగు సూచనలు చేసేవారని, పచ్చళ్లు, సబ్బులు కొనుగోలు చేయాలని మెప్మా పీడీ నేరుగా తమపై ఒత్తిడి తెస్తున్నారని ఆర్‌పీలు వాపోతున్నారు. ఈ పీడీ పనితీరే వేరుగా ఉందని ఆర్‌పీలు చెప్పుకుంటున్నారు.

నగదు వసూలు చేయాలని సలహా

డ్వాక్రా సంఘాల సభ్యుల నుంచి ఆర్‌పీలు, బుక్ కీపర్‌లు నేరుగా నగదు తీసుకునే వెసులుబాటు లేదు. అయితే ఈ పచ్చళ్లు, సబ్బులు కొనుగోలు చేసే విషయంలో ఆర్‌పీలు, బుక్ కీపర్‌లు నేరుగా నగదు తీసుకోవాలని అధికారులు చెప్పడం గమనార్హం. ఆర్‌పీలు, బుక్ కీపర్‌లు ఈ నగదును ఎక్కడి నుంచి తీసుకురావాలనే సంశయంలో కొట్టుమిట్టాడుతున్నారు. కొందరు ఆర్‌పీలు సమాఖ్యలో వివిధ రూపాల్లో ఉన్న నగదును తీసి వీటి కొనుగోలు నిమిత్తం చెల్లింపులు చేస్తున్నారు. ఆ తర్వాత ఆడిట్ అభ్యంతరాలు వస్తే ఏం చేయాలో తెలియడం లేదని ఆందోళన చెందుతున్నారు.

కనీస అవగాహన కల్పించకుండానే..

డ్వాక్రా సంఘాలకు లక్ష్మి పచ్చళ్లు, గోంగూర, పండు మిరప, నిమ్మ తదితర పచ్చళ్ల సీసాల ఫొటోలను పెట్టి ఒక్కో సీసా ఖరీదు రూ.150గా ముద్రించారు. వీటితోపాటు నేచురల్ శాండల్ ఉడ్ సోప్, నేచురల్ అలోవేరా సోప్, నేచురల్ పాపాయ సోప్, నేచురల్ రెడ్‌వైన్ సోప్, నేచురల్ డి-టాన్ సోప్ ఒక్కొక్కటి రూ.125 ధరగా ఉన్నాయి. వీటి నాణ్యతపై కనీసం అవగాహన కల్పించకుండానే కొనుగోలు చేయాలని చెప్పడంతో పాటు ముందుగా నగదు చెల్లిస్తే ఆ తర్వాత సరుకును ఇస్తామనడం గమనార్హం. ఆన్‌లైన్ మార్కెట్‌లో అనేక యాప్‌ల ద్వారా వివిధ రకాల ఉత్పత్తులను ఇప్పటికే కొంటున్న పట్టణ ప్రాంతాల్లోని డ్వాక్రా మహిళలు అధికారులు సూచించిన సబ్బులు, పచ్చళ్ల ధరలు అధికంగా ఉండటంతో వాటిని కొనుగోలు చేసేందుకు ముందుకు రావడం లేదని ఆర్‌పీలు చెబుతున్నారు. అధికారులు మాత్రం మీకు ఇచ్చిన టార్గెట్‌లను పూర్తి చేయాల్సిందేనని ఆదేశాలు ఇవ్వడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు.

ఐటీ రిటర్న్

బెజవాడకు మళ్లీ ఐటీ కంపెనీల రాక

ఎస్‌టీపీఐ ఇంక్యుబేషన్ సెంటర్‌కు సాఫ్ట్‌వేర్ సంస్థల క్యూ

- సూక్ష్మ, చిన్న, మధ్య తరహా ఐటీ సంస్థలే ఎక్కువగా..
- విన్‌సిటీని సిద్ధం చేస్తున్న ఎస్‌టీపీఐ అధికారులు
- వైసీపీ హయాంలో తరలిపోయిన కీలక పరిశ్రమలు
- ఖాళీగా మేధ టవర్, నగరంలోని ఐటీ కాంప్లెక్స్‌లు
- కూటమి ప్రభుత్వం రాకతో పూర్వవైభవం
- ఇన్సెంటివ్‌ల పునరుద్ధరణకు బడ్జెట్‌లో కేటాయింపులు 6లో



ఐటీ రంగానికి పూర్వవైభవం వస్తోంది. ఐదేళ్ల వైసీపీ పాలన ముగియడంతో ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఉమ్మడి కృష్ణా జిల్లా కేంద్రంగా అంకుర సంస్థలు ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. రాష్ట్ర విభజన అనంతరం టీడీపీ హయాంలో ఓ వెలుగు వెలిగిన ఐటీ రంగం ఇన్నాళ్లకు కూటమి ప్రభుత్వంలో మళ్లీ ఊపిరిపోసుకుంటోంది. కొంతకాలంగా ఐటీ అనుబంధ రంగాలకు చెందిన ప్రతినిధులు తరచూ హైదరాబాద్ నుంచి విజయవాడ వస్తున్నారు. ఐటీ పరిశ్రమల ప్రోత్సాహం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇన్సెంటివ్‌లను పునరుద్ధరించడంతో కంపెనీలు మొదలుపెట్టేందుకు పలు సంస్థలు అడుగులు వేస్తున్నాయి.



అబ్బుర పరుస్తున్న రుద్రాక్ష చెట్టు

- నాగాయలంకలో విరగకాస్తున్న త్రిముఖ రుద్రాక్షలు
- భక్తులకు ఉచితంగా అందజేస్తున్న రైతు తలశిల

8లో

6లో

దుర్గమ్మ కానుకల ఆదాయం రూ.4.07 కోట్లు



ఇఫ్తార్ (సాయంత్రం) : 6-19 (బుధ)
సహర్ (ఉదయం) : 5-03 (గురు)

బహిరంగ ప్రకటన

ICICI Bank

సమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390 007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై ఋణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో మార్చి 15, 2025న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.inలో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇవ్వబడిన వెబ్‌సైటుకు లాగిన్ అవ్వండి. ఒకవేళ ఋణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

ఋణ ఖాతా సం.	ఖాతాదారు పేరు	ఋణ ఖాతా సం.	ఖాతాదారు పేరు	ఋణ ఖాతా సం.	ఖాతాదారు పేరు
758462002439	[illegible]	307605000619	[illegible]	253062001786	[illegible]
068762018929	[illegible]	069762020596	[illegible]	044062009006	[illegible]
043962016629	[illegible]	069862018432	[illegible]	253162004836	[illegible]
306762000540	[illegible]	069862015654	[illegible]	253162006750	[illegible]
306762000327	[illegible]	069862016665	[illegible]	253162006751	[illegible]
306762000546	[illegible]	069862017851	[illegible]	253162006146	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
067162015864	[illegible]	375562002199	[illegible]	412762004217	[illegible]
179762003924	[illegible]	406562001570	[illegible]	222462001174	[illegible]
179762006379	[illegible]	744062001302	[illegible]	131162022846	[illegible]
		400162004245	[illegible]	131105024023	[illegible]

తేది : 05.03.2025
ప్రదేశం: అనంతపురం, అనకాపల్లి, అన్నమయ్య, బాపట్ల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, కృష్ణా, కర్నూలు, నంద్యాల, ఎన్టీఆర్, పల్నాడు, పార్వతీపురం మన్యం, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్యసాయి, శ్రీకాకుళం, తిరుపతి, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, వైయస్ఆర్., గద్వాల్, గుంతకల్, కరీంనగర్, మహబూబ్‌నగర్, మహబూబ్‌నగర్, వనపర్తి.

సం/- అధీకృత అధికారి,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున



హుండీలలో కానుకలు లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

కనకదుర్గమ్మకు కానుకల ఆదాయం

రూ.4,07,39,829

ఇంద్రకీలాద్రి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వర దేవస్థానంలో మహామండపంలో మంగళవారం కానుకల లెక్కింపులో 26రోజులకుగాను రూ.4,07,39,829లు నగదు రూపంలో సమకూరింది. 700 గ్రాముల బంగారం, 6,550 గ్రాముల వెండి లభించాయి. ఆన్‌లైన్ ద్వారా ఈ-హుండీలో 26 రోజులకు గాను రూ.2,81,386లు వచ్చాయి. ఆలయ ఈవో కె.రామచంద్ర మోహన్, ఉప కార్యనిర్వహణాధికారి ఎం.రత్నరాజు లెక్కింపు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. దేవదాయ శాఖ సిబ్బంది, వన్‌టౌన్ పోలీసులు, ఎస్‌పీఎఫ్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగులతో ప్రమాణం చేయిస్తున్న కమిషనర్ కన్నబాబు

కార్మికుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

» సీఆర్‌డీఏలో జాతీయ భద్రతా వారోత్సవాలు

కలెక్టరేట్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : 54వ జాతీయ భద్రతా వారోత్సవాలు విజయవాడలోని ఏపీ సీఆర్‌డీఏ ఆఫీసులో కమిషనర్ కె.కన్నబాబు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ విభాగం నిర్వహిస్తున్న భద్రత, ఆరోగ్య వారోత్సవాల పతాకాన్ని అదనపు కమిషనర్లు మల్లారపు నవీన్, సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఆఫీసు ఆవరణలో ఎగురవేశారు. అనంతరం ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మల్లారపు నవీన్ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో అమరావతి నగర నిర్మాణం కోసం వేలాది మంది కార్మికులు వలస వస్తారని వారికి సంబంధించిన భద్రత, ఆరోగ్యం సీఆర్‌డీఏ బాధ్యత అని గుర్తుచేశారు. మరో అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ మాట్లాడుతూ, నేడు చాలాచోట్ల పరిశ్రమల్లో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, అందుకు సరైన అవగాహన, జాగ్రత్త లేకపోవడమే కారణమన్నారు. సీఆర్‌డీఏ ఇంజినీరింగ్ సిబ్బందికి సీపీఆర్, ఫస్ట్ ఎయిడ్ వంటి వాటిపై అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వారంరోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో సిబ్బంది కోసం క్విజ్, ఎమర్జెన్సీ మాక్ డ్రిల్ వంటివి నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సీఆర్‌డీఏ ఓఎం వల్లభనేని శ్రీనివాస్, జాయింట్ డైరెక్టర్లు అజయ్, రామరాజు, లేబర్ అసిస్టెంట్ కమిషనర్ చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణ తేజ, కలెక్టర్ బాలాజీ

7న పవన్ గన్నవరం రాక

» స్వర్ణ పంచాయతీ వెబ్‌సైట్ ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం

గన్నవరం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్‌లో స్వర్ణ పంచాయతీ వెబ్‌సైట్‌ను ఈనెల 7న ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ లాంఛనంగా ప్రారంభిస్తారని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్, డైరెక్టర్ ఎం.కృష్ణతేజ, తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ ఆర్.గంగాధర్‌రావు, జేసీ గీతాంజలిశర్మ తదితరులతో కలిసి పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణాన్ని సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న వెబ్‌సైట్ ప్రారంభోత్సవానికి సంబంధిత అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో పూర్తిచేసిన రహదారులు, గోకులాలు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పొడి, తడి చెత్త, సంపద తయారీ కేంద్రాలు, ఇ-చేస్ట్, స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమాల ప్రదర్శన ఏర్పాటు చేయాలని సూచించారు. జడ్పీ సీఈవో కె.కన్నమ్మనాయుడు, గుడివాడ ఆర్డీవో జి.బాలసుబ్రమణ్యం, డీపీవో జె.అరుణ, డ్వామా పీడీ శివప్రసాద్, తహసీల్దారు కేవీ శివయ్య, ఎంపీడీవో టి.స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై సానుకూలతకు దర్పణం..
ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు : బొబ్బా గోవర్ధన్



అవనిగడ్డ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల్లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు ప్రజావిజయమని, ఇది ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న సానుకూలతకు దర్పణంగా నిలుస్తుందని సీనియర్ టీడీపీనేత, ఎన్‌ఆర్‌ఐ బొబ్బా గోవర్ధన్ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయంపై ఆయన స్పందిస్తూ గడిచిన 9 నెలల కాలంగా కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెట్టుబడుల వెల్లువ సాగుతున్నదని, ఇప్పటికే ఆరున్నర లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి తెచ్చారని, వీటి ద్వారా రాబోయే రోజుల్లో 4.50 లక్షల మంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందుతారని, ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్లుగా చేసి పరుగులెత్తిస్తుందన్నారు. ప్రభుత్వానికి పట్టభద్రులు కూడా మద్దతునిచ్చినందునే టీడీపీ అభ్యర్థులు విజయం సాధించారని తెలిపారు. ఎన్నికల్లో విజయం సాధించిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు, పేరాబత్తుల రాజశేఖరంకు గోవర్ధన్ శుభాకాంక్షలు తెలిపారు.

పబ్లిక్ అండర్‌టేకింగ్ కమిటీ సభ్యుడిగా ఎమ్మెల్యే కుమార్‌రాజా బాధ్యతల స్వీకరణ

పామర్రు : ఆంధ్రప్రదేశ్ శాసనసభ పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ సభ్యుడుగా పామర్రు ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా బాధ్యతలు చేపట్టారు. మంగళవారం అసెంబ్లీలో కమిటీ ఛైర్మన్‌తో పాటు 12మంది సభ్యులు ప్రమాణం చేసి సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కుమార్‌రాజా మాట్లాడుతూ, ప్రభుత్వ సంస్థల స్వయం ప్రతిపత్తి-సామర్థ్యం, మంచి వ్యాపార సూత్రాలు, వివేకవంతమైన వాణిజ్య పద్ధతులకు అనుగుణంగా అవి నిర్వహించబడుతున్నాయో లేదో కమిటీ పరిశీలిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, స్పీకర్ అయ్యన్నపాత్రుడికి ధన్యవాదాలు తెలియజేశారు.

ఐటీ రిటర్న్..

బెజవాడకు మళ్లీ ఐటీ కంపెనీలు.. కూటమి ప్రభుత్వం రాకతో పూర్వవైభవం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

విజయవాడతో పాటు ఎన్టీఆర్, కృష్ణాజిల్లాలోని పలు ప్రాంతాల్లో ఐటీ పరిశ్రమల స్థాపన కోసం అడుగులు పడుతున్నాయి. హైదరాబాద్ నుంచి అనేకమంది సాఫ్ట్‌వేర్ ప్రతినిధులు విజయవాడలోని సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీపీఐ) దగ్గరకు వచ్చి ఇంక్యుబేషన్ సెంటర్‌లో ఉన్న అవకాశాల గురించి తెలుసుకుంటున్నారు. దీంతో విన్‌సిటీ నిర్వాహకులు కూడా ఐటీ పరిశ్రమలకు వీలుగా టవర్‌లో సౌకర్యాలను సిద్ధం చేస్తున్నారు. అలాగే, దాదాపు ఖాళీ అయిన కేసరపల్లిలోని మేథ టవర్, నగరంలో అపార్ట్‌మెంట్స్ వంటి వాటిని కూడా ఔత్సాహికులు పరిశీలిస్తున్నారు. ఐటీ పరిశ్రమలకు ఎంతమేర స్పేస్ ఉందన్న వివరాలు తెలుసుకుంటున్నారు.

రారండోయ్ విన్‌సిటీకి..

విన్‌సిటీ టవర్ స్టార్టప్స్ (అంకుర సంస్థలు)కు స్వాగతం పలుకుతోంది. సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ పార్క్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీపీఐ) అనేది కేంద్ర ఐటీ మంత్రిత్వశాఖ పరిధిలో పనిచేసే సంస్థ. ఈ ఎస్‌టీపీఐ నేతృత్వంలోని ఇంక్యుబేషన్ కేంద్రాలు అంకుర సంస్థలతో పాటు ఇప్పటికే ఏర్పాటైన ఐటీ కంపెనీలకు కూడా స్పేస్‌ను ఇస్తున్నాయి. నగరంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఎస్‌టీపీఐకి చెందిన ఇంక్యుబేషన్ సెంటర్ ఉంది. పాత ఇంక్యుబేషన్ సెంటర్‌తో పాటు 2015లో ఏర్పాటుచేసిన విన్‌సిటీ టవర్ కూడా స్టార్టప్స్‌కు ఆహ్వానం పలుకుతోంది. ప్రస్తుతం విజయవాడలోని ఎస్‌టీపీఐ ఇంక్యుబేషన్ సెంటర్‌లోని పాత క్యాంపస్‌లో అద్దె ప్రాతిపదికన (షేర్ ఇట్ స్పేస్) టేబుల్ స్పేస్ ఇస్తున్నారు. ఒక టేబుల్, సౌకర్యవంతమైన కుర్చీ, కంప్యూటర్, నిరంతరాయ విద్యుత్, యూపీఎస్, సెంట్రలైజ్డ్ ఏసీ, వేగవంతమైన ఇంటర్నెట్‌ను కల్పిస్తున్నారు. ఒకటి, రెండు, మూడు.. ఇలా స్టార్టప్స్ అవసరాలను బట్టి స్పేస్‌ను ఇస్తారు. ఇదే ప్రాంగణంలో ఏర్పాటుచేసిన నూతన విన్‌సిటీలో 10 సీట్ల స్పేస్, ఒక సింగిల్ మేనేజర్ క్యాబిన్, 10 సీట్ల స్పేస్, డబుల్ మేనేజర్ క్యాబిన్స్ వంటివి అందుబాటులో ఉన్నాయి. అలాగే, 15 సీట్లు, 20 సీట్ల స్పేస్ కూడా అందుబాటులో ఉంది. ఇవన్నీ చిన్నచిన్న స్టార్టప్ కంపెనీలకు అందుబాటులో ఉన్నాయి. వీటిలో చాలావరకు ఖాళీగా ఉండటం వల్ల ఔత్సాహికులు ఎవరైనా వస్తే వాటిని ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని ఎస్‌టీపీఐ విజయవాడ జాయింట్ డైరెక్టర్ వినయ్ 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు. ఈ సీట్లు తీసుకోవాలంటే సీటుకు రూ.7 వేల చొప్పున అద్దె చెల్లించాలి. దీంతో పాటు విన్‌సిటీలోనే మరో రెండు ఫ్లోర్లలో పెద్ద ఐటీ పరిశ్రమల కోసం 6 వేల చదరపు అడుగుల స్థలం ఖాళీగా ఉంది. దాదాపు 100 నుంచి 150 మంది.. ఆపైన సీటింగ్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ స్పేస్‌ను కూడా పైన చెప్పుకొన్న విధానంలో కేటాయిస్తారు. వీటిని దక్కించుకోవాలంటే ఎస్సీ, ఎస్టీలకు రాయితీలు కూడా ఉన్నాయి. మొదటి సంవత్సరం అద్దెలో 25 శాతం, రెండో సంవత్సరం 20 శాతం, మూడో సంవత్సరం 10 శాతం రాయితీ ఇస్తారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించటం కోసం మొదటి సంవత్సరం 25 శాతం, రెండో ఏడాది 20 శాతం, మూడో ఏడాది 10 శాతం చొప్పున రాయితీ ఇస్తున్నారు.



కేసరపల్లిలోని మేథ టవర్

ఏస్ అర్బన్ హైటెక్ సిటీలో రెండో టవర్ పూర్తి చేయాలి

ఐటీ పరిశ్రమల స్థాపన కోసం ఔత్సాహికులు ఆసక్తి చూపిస్తున్న తరుణంలో కేసరపల్లిలోని ఏస్ అర్బన్-ఏపీఐఐసీ హైటెక్ సిటీలో రెండో టవర్‌ను కూడా అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ఐటీ మంత్రి నారా లోకేశ్ దీనికి శంకుస్థాపన చేశారు. అప్పట్లోనే టవర్ పనులు దాదాపు పూర్తయ్యాయి. గోడలు, ఇతర ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్ పనులు మిగిలి ఉన్నాయి. దీనిని అందుబాటులోకి తీసుకొస్తే మేథ టవర్‌తో పాటు ఏస్ అర్బన్-ఏపీఐఐసీ హైటెక్ సిటీలో కూడా ఐటీ కంపెనీలకు ఎక్కువ స్పేస్ ఇవ్వొచ్చు.

గతంలో టీడీపీ హయాంలో కళకళ

రాష్ట్ర విభజన తర్వాత గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో విజయవాడ, కేసరపల్లి ప్రాంతాల్లో ఐటీ పరిశ్రమల స్థాపనపై దృష్టి సారించారు. ఇందుకోసం ఇన్సెంటివ్‌లను ప్రవేశపెట్టారు. దీంతో ఎంతోమంది ఔత్సాహికులు స్టార్టప్స్ (అంకుర)గా ఐటీ యూనిట్స్ ఏర్పాటు చేయటానికి అవకాశం కలిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కేసరపల్లి ఐటీ సెజ్‌లో ఏర్పాటుచేసిన మొదటి టవర్ మేథలోనే కంపెనీలు నిండటం కష్టంగా ఉండేది. రాష్ట్ర విభజన తర్వాత టీడీపీ ప్రభుత్వం తీసుకున్న విధానాల కారణంగా మేథ టవర్‌లోని కంపెనీలు కిటకిటలాడాయి. గన్నవరంలో అతిపెద్ద ఐటీ ఇండస్ట్రీగా హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ వచ్చింది. విజయవాడ మహానాడు రోడ్డులో కె.బిజినెస్ స్పేస్, ఆటోనగర్‌లో ఇండ్‌వెల్ టెక్నాలజీస్, ఐటీ సర్వ్‌టెక్ పార్క్, ఆర్‌ఎస్ టవర్స్ వంటి కాంప్లెక్స్‌ల్లో పెద్ద సంఖ్యలో ఐటీ పరిశ్రమలు కొలువుతీరాయి. విజయవాడ, తాడిగడపలో కూడా వ్యక్తిగత ఐటీ పరిశ్రమలు తరలివచ్చాయి.

వైసీపీ హయాంలో వెలవెల

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఐటీ ఇన్సెంటివ్స్‌ను ఎత్తేసింది. కంపెనీల మనుగడకు వెన్నుదన్నుగా నిలవలేదు. దీంతో కంపెనీలన్నీ వెళ్లిపోయాయి. కేసరపల్లిలోని ఏస్ అర్బన్-ఏపీఐఐసీ హైటెక్ సిటీలో మొదటి టవర్ అయిన మేథలో కూడా కంపెనీలు వెళ్లిపోయాయి. గన్నవరంలోని హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఒక్కటే నిలబడింది. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ఉద్యోగులను ఆదుకుంది. ఈ పరిణామం ఉమ్మడి కృష్ణాజిల్లా, ఉమ్మడి గుంటూరు జిల్లా యువతకు పెద్ద సమస్యనే తెచ్చింది. చెంతనే అవకాశాలు చేజారిపోవడంతో ఇక్కడి యువత ఇతర రాష్ట్రాల్లోని పెద్ద నగరాల్లో కొలువుదీరిన ఐటీ కంపెనీల్లో పనిచేయటానికే మొగ్గు చూపించాయి.

సహజ సాగుతో మానవ మనుగడ

» ప్రకృతి సేద్యంలో జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదాం

» సేంద్రియ ఉత్పత్తుల మార్కెటింగ్‌లోనూ రైతులకు అవగాహన కల్పించాలి

» ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ



టెలీకాన్ఫరెన్సులో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

కలెక్టరేట్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మానవ మనుగడకు కీలకమైన ప్రకృతి వ్యవసాయ ఉద్యమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, దశల వారీ కార్యాచరణతో సహజ సాగులో జిల్లాను నెం.1గా నిలిపేందుకు సమష్టి కృషి అవసరమని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. మంగళవారం లయోలా కళాశాల ఎదురుగా వున్న రైతు సాధికారత సంస్థ ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు కార్యాలయంలో రిసోర్స్‌పర్సన్లు, యూనిట్ ఇన్‌చార్జిలు, మోడల్ మేకర్ ట్రైనర్లు తదితరులకు ప్రకృతి వ్యవసాయం-ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికపై వర్క్‌షాప్ జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయంపై అన్నదాతల్లో వున్న అపోహలను తొలగించి, ఆరోగ్యకర ఉత్పత్తులతో సమాజానికి మేలు కలిగించే సాగు విధానాలపై అవగాహన కల్గించాలన్నారు. దీనికోసం ర్యాలీలు, పొలం సందర్శనలు వంటివి నిర్వహించాలన్నారు. రసాయన పురుగు మందులు, ఎరువులు మనిషి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని, సాగులో సేంద్రీయ ఎరువులు, జీవ ఉత్ప్రేరకాలు, కషాయాలు/ద్రావణాలు తదితరాల వినియోగం వల్ల ఆరోగ్యకరమైన వ్యవసాయ ఉత్పత్తులు చేతికందుతాయని కలెక్టర్ వివరించారు.

ప్రకృతి సాగుమేవ జయతే

ప్రకృతి సాగు అనేది ఓ సత్యమని, అందుకే అది తప్పక జయిస్తుందని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి రైతుకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచాలని, దశల వారీగా ప్రకృతి వ్యవసాయ విస్తీర్ణాన్ని పెంచుతూ జిల్లాను ఆదర్శవంతంగా నిలుపుదామని పిలుపునిచ్చారు. రాష్ట్రప్రభుత్వం సహజ సాగుకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని, స్వర్ణాంధ్ర విజన్-2047లోనూ ప్రకృతి సాగు భాగంగా వుందని వివరించారు. అలాగే ఉత్పత్తుల మార్కెటింగ్‌లోనూ రైతులకు తోడుగా నిలవాల్సిన అవసరముందని కలెక్టర్ పేర్కొన్నారు. వర్క్‌షాపుకు హాజరైన వారితో ఆయన ప్రకృతి సేద్యం ప్రతిజ్ఞ చేయించారు. 2018 నుంచి రెండెకరాల్లో ప్రకృతి సాగుచేస్తూ ఏడాదికి దాదాపు రూ.1.30 లక్షలు ఆదాయం పొందుతూ, పత్తిలో అంతర పంటలనూ సాగుచేస్తూ అదనపు ఆదాయాన్ని అందుకుంటూ తమ కుటుంబాన్ని ఏ విధంగా ఉన్నతంగా తీర్చిదిద్దుకుంటున్నానే విషయాన్ని కంచికచర్ల మండలం, బత్తినపాడు మహిళ కలక మైసమ్మ వివరించారు. కుమారుడు ఐఐఎంలో చదువుకొంటున్నాడని, అమ్మాయి ఏరోస్పేస్ ఇంజినీరింగ్ పూర్తిచేసిందని, మరో అమ్మాయి నర్సింగ్ చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు మేనేజర్ డీఎంఎఫ్ విజయకుమారితో పాటు ట్రైనర్లు డి.రవికుమార్, ఎ.వాణి, సీహెచ్.అంజిరెడ్డి, పి.రాజశ్రీ, వి.సింధు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడండి

కలెక్టరేట్ : జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటికి సంబంధించి ఒక్క ఫిర్యాదు కూడా రాకుండా అధికారులు కృషి చేయాలని, ఈనెల 15 నాటికి 100 శాతం తాగునీటి సరఫరా పథకాలు క్రియాశీలం కావాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. వేసవిలో తాగునీటి సరఫరా కార్యాచరణపై కలెక్టర్ మంగళవారం ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీరాజ్, విస్తరణాధికారులు, గ్రామీణ నీటి సరఫరా ఇంజినీర్లు తదితరులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 286 గ్రామాల్లో రక్షిత పథకాల పునరుద్ధరణ, మరమ్మతుల పనులు తక్షణమే పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు మండల కమిటీలు చొరవ చూపాలన్నారు. నీటి ఎద్దడి ఉంటే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు సిద్ధంగా వుండాలన్నారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పశుపక్షాదులకు కూడా తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. విజయవాడలో అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని, దీనిని దృష్టిలో వుంచుకొని బస్టాండ్లు, ఆసుపత్రులు, రహదారుల కూడళ్ల తదితరాల వద్ద తప్పనిసరిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. నరేగా పని ప్రదేశాల్లో నీడ సౌకర్యంతో పాటు తాగునీటి సౌకర్యం కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కాన్ఫరెన్స్‌లో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర, గ్రామీణ నీటి సరఫరా సూపరింటెండింగ్ ఇంజినీర్ ఎస్.విద్యాసాగర్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

పదోతరగతి హాల్‌టికెట్లు విడుదల

» వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు : కేవీ శ్రీనివాసులు రెడ్డి

జి.కొండూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : పదోతరగతి పబ్లిక్ పరీక్ష హాల్ టికెట్లు విడుదలయ్యాయని, హాల్ టికెట్లు ఆయా పాఠశాలల హెచ్.ఎం లాగిన్‌లో అందుబాటులో ఉన్నాయని పరీక్షల విభాగం డైరెక్టర్ కేవీ శ్రీనివాసులు రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'వాట్సాప్-మన మిత్ర' ద్వారా విద్యార్థులు నేరుగా డౌన్‌లోడ్ చేసుకునేలా తొలిసారిగా ప్రక్రియ ప్రారంభించామన్నారు.

వాట్సాప్‌లో డౌన్‌లోడ్ ఇలా..

విద్యార్థులు 9552300009కి హాయ్ అని సందేశాన్ని పంపి ప్యూజ్ సరీస్ లేదా సేవను ఎంచుకుని దానిపై క్లిక్ చేయాలి. ఎడ్యుకేషన్ సర్వీసెస్ లేదా విద్యాసేవలు అని ఎంచుకోవాలి. ఎస్ఎస్‌సీ హాల్ టికెట్‌ను ఎంచుకోవాలి. అప్పుడు విద్యార్థి అప్లికేషన్ నంబరు, చైల్డ్ ఐడీ, పుట్టిన తేదీని నమోదు చేసి స్ట్రీమ్‌ను ఎంచుకుని కన్ఫర్మ్‌పై క్లిక్ చేయాలి. అనంతరం వివరాలు సరి చూసుకోవాలి. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాల్‌టికెట్‌లో విద్యార్థి పేరు, పుట్టిన తేదీ, మాధ్యమం, ఫోటో, సంతకం, సబ్జెక్టులు తదితర వివరాలన్నీ పూర్తిగా సరిచూడాలన్నారు. వివరాల్లో సబ్జెక్టు సరిపోలకపోతే సంబంధిత హెచ్.ఎం వెంటనే డిఐఆర్-జీవోవీఈఎక్స్‌ఏఎమ్ఎస్ ఎట్ ది రేట్ ఆఫ్ యాహూ డాట్ కామ్ లేదా డిఐఆర్-జీవోవీఈఎక్స్ఏఎమ్ఎస్ ఎట్‌దిరేట్ ఆఫ్ ఏపీఎస్‌సీహెచ్ఓఓఎల్ఈడీయు.ఇన్ ఇమెయిల్ ద్వారా సంతకం చేసి డైరెక్టర్ ప్రభుత్వ పరీక్షల విభాగం ఆంధ్రప్రదేశ్ వారి దృష్టికి తీసుకురావాలని శ్రీనివాసులు పేర్కొన్నారు.



బెలూన్లు ఎగరవేసి పోటీలు ప్రారంభిస్తున్న మంత్రి ఎం.రాంప్రసాద్ రెడ్డి, కలెక్టర్ జి.లక్ష్మీశ

క్రీడలతో మానసిక దృఢత్వం

» మంత్రి రాంప్రసాద్ రెడ్డి

విజయవాడ(స్పోర్ట్స్), మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : నిత్యం కుటుంబ, ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగుల మానసిక స్వాంతన కోసం, శారీరక దృఢత్వం కోసం క్రీడా పోటీలు ఎంతో అవసరమని రాష్ట్ర రవాణా, క్రీడలు, యువజన శాఖ మంత్రి ఎం.రాంప్రసాద్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్జీవో రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ స్టేడియంలో మంగళవారం క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడారంగాన్ని ప్రోత్సహిస్తున్నదని, రెండు శాతం ఉన్న క్రీడల కోటాను మూడు శాతానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల ప్రకటించారని గుర్తుచేశారు. ప్రతి మహిళా ఏడాదిలో కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని, క్రీడల నిర్వహణకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు కేవీ.శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, మహిళా ఉద్యోగుల సంఘం చైర్ పర్సన్ వి.నిర్మల కుమారి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు వ్యాయామం, క్రీడలు అవసరం : కలెక్టర్ జి.లక్ష్మీశ

సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మహిళలు వ్యాయమం వైపు మొగ్గు చూపుతున్నారని, ప్రతి ఒక్కరూ వ్యాయామంతో పాటు క్రీడల్లో పాల్గొనాలన్నారు. క్రీడలతో మహిళా ఉద్యోగులు మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పొందుతారని అన్నారు. అనంతరం పలు పోటీలను కలెక్టర్ ప్రారంభించారు.

ఎమ్మెల్సీ దువ్వాడపై జనసైనికుల ఫిర్యాదు

మచిలీపట్నం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : శాసన మండలి సమావేశాల్లో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌పై వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ చేసిన ఆరోపణలు విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని, దువ్వాడపై తగుచర్యలు తీసుకోవాలని కోరుతూ గుడివాడ, అవనిగడ్డ పోలీస్‌స్టేషన్‌లతో పాటు, మచిలీపట్నం డీఎస్పీకి జనసేన నాయకులు మంగళవారం ఫిర్యాదు చేశారు. గుడివాడతాలూకా పోలీస్‌స్టేషన్‌లో నియోజకవర్గ జనసేన కార్యదర్శి కొదమల గంగాధర్, తదితరులు ఫిర్యాదు చేశారు. అవనిగడ్డ స్టేషన్‌లో జనసేన మండల అధ్యక్షుడు గుడివాక శేషబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు మత్తివెంకటేశ్వరరావు, లీగల్ సెల్ కార్యదర్శి నాంచారయ్య, పలువురు జనసేన నాయకులు ఫిర్యాదు చేశారు. పెడన నియోజకవర్గ నాయకులు శింగలూరి శాంతిప్రసాద్, బత్తిన హరిరామ్, సిద్దినేని సాయిబాబు తదితరులు మచిలీపట్నం డీఎస్పీ రాజాకు ఫిర్యాదు చేశారు. దువ్వాడపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జనసేన నేతలు ఫిర్యాదుల్లో కోరారు.



దువ్వాడపై చర్యలు తీసుకోవాలని అవనిగడ్డ, గుడివాడ స్టేషన్‌లలో ఫిర్యాదు చేస్తున్న జనసైనికులు

7 నాటికి పీఏసీఎస్‌ల కంప్యూటరీకరణ పూర్తికావాలి

కలెక్టరేట్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్) కంప్యూటరీకరణ ప్రగతిపై కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. 131 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో మార్చి 7 నాటికి కంప్యూటరీకరణ పూర్తికావాలని, తద్వారా జిల్లాలోని అన్ని పీఏసీలు ఈ-పీఏసీలుగా మార్పు చెందాలని తద్వారా ప్రజలకు కాగితపు రహిత ఆన్‌లైన్ సేవలు అందించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో తలెత్తే సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్టేట్ ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ వారికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో అలసత్వం వహించిన ఆడిటర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా సహకార అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరెడ్డి, జిల్లా సహకార ఆడిట్ అధికారి సిహెచ్.శైలజ, విభాగ సహకార అధికారి పి.కిరణ్ కుమార్, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు జనరల్ మేనేజర్ జి.రంగబాబు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	110, 119, 130
చికెన్ విత్ స్కిన్	210
చికెన్ స్కిన్‌లెస్	220

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 430

లక్ష్మీ తిరుపతమ్మ కల్యాణ వేదిక నిర్మాణానికి విరాళాలు

గన్నవరం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : పాత గన్నవరంలోని లక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణ వేదిక నిర్మాణానికి దొప్పలపూడి కృష్ణమూర్తి, సావిత్రమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు ఉదయ ప్రకాష్‌రావు, కుసుమ కుమారి దంపతులు రూ.51,116 విరాళాన్ని ఆలయ కమిటీ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్‌కు మంగళవారం అందజేశారు. అలాగే సూరపనేని సందీప్ రాయ్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు జయప్రసాద్, వెంకటరమణ దంపతులు రూ.51,116 విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జాస్తి ఫణిశేఖర్, కాసరనేని నాని, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న దాతలు

కాలుష్య కాసారం!

- కంపుకొడుతున్న కానూరు చిన్న చెరువు
- ఆటోనగర్ మురుగంతా ఇందులోకే
- బయటికి వెళ్లే వీలు లేక మోటార్లతో ఎత్తిపోత
- ముసురుతున్న దోమలు.. విజృంభిస్తున్న వ్యాధులు
- నరకం చూస్తున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు



కానూరు చిన్న చెరువు

(పెనమలూరు - ఆంధ్రజ్యోతి)

కానూరు నడిబొడ్డున ఉన్న చిన్న చెరువు స్థానికులకు ఏళ్లుగా నరకం చూపిస్తోంది. చిన్న చెరువు నీళ్ల దుర్వాసనతో చుట్టుప్రక్కల నివసిస్తున్న గ్రామస్థులు శ్వాసకోశ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. మురుగు వాసనతో ఆప్రాంతంలో బయటి నుండి వచ్చి అద్దెలకు కూడా ఎవరూ ఇళ్లు అడగడం లేదని స్థానికులు వాపోయారు. ఆటోనగర్, చెరువు చుట్టుప్రక్కల నివాసాలు, అపార్టుమెంట్ల నుంచి వస్తున్న మురుగునీరు నేరుగా చిన్న చెరువులోకి వచ్చి చేరుతోంది. అంతా డ్రెయినేజీ నీళ్ల కావడం, మురుగు నీరు దగ్గర్లోని డ్రెయిన్ కాల్వ ద్వారా పోయే మార్గం లేకపోవడంతో రోజులపాటు నీళ్ల నిల్వ ఉండి మరింత మురికిగా మారుతోంది. దీంతో చెరువులోని నీరంతా ముదురు ఆకుపచ్చ రంగులోకి మారి దుర్వాసన వెదజల్లుతోంది. కానూరు గుండా ఆటోనగర్, ఏలూరు రోడ్డు వైపు నిత్యం ప్రయాణించే వేలాది ప్రయాణికులు, విద్యార్థులు పలు ఇబ్బందులు పడుతున్నారు. చెరువులోని నీళ్ల రోడ్డు ఆవల ఉన్న మురుగు కాల్వలోకి ప్రవహించే వీలు లేకపోవడంతో చెరువులోని నీటిని బయటికి పంపడానికి మోటారు పెట్టి మరీ తోడి కాల్వలోకి పంపిస్తుండడంతో అక్కడ మురుగు నీటి నురగ మేఘాలను తలపిస్తోంది. పంచాయతీ అధికారులు మోటారు పెట్టి నీటిని తోడడం...వేలాది రూపాయలు వృథా అవడం తప్ప ప్రయోజనం కలగడం లేదు. రోడ్డు కింద నుంచి తవ్వి పైపులు ఏర్పాటు చేసే పక్షంలో కొంత మేర ప్రయోజనం కలగవచ్చని స్థానికులు అంటున్నారు. కానూరు ప్రజలకు ఇంత ఇబ్బంది కలిగిస్తున్న చిన్న చెరువు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో పంచాయతీ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని స్థానికులు వాపోయారు.

ఇబ్బంది పడుతున్నాం



కొన్నేళ్లుగా చిన్న చెరువు నీళ్ల మురుగు నీరుగా మారి దుర్వాసన వెదజల్లడంతో చెరువు చుట్టు పక్కల నివసించే తాము పలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని, చెరువులోని మురుగు కారణంగా దోమలు విపరీతంగా పెచ్చరిల్లి స్థానికులు తరచూ రోగాల పడుతున్నారు. అధికారులు ఏనాడు పట్టించుకోలేదు. ఇప్పటికైనా శాశ్వత పరిష్కారం చూపాలి.

-మువ్వా ప్రసాద్, స్థానికుడు



మోటారు పెట్టి నీళ్లు తోడుతుండడంతో మేఘాల మాదిరి ఏర్పడుతున్న నురగ

ఎమ్మెల్యే బోడె ఇంటికి సీఎం రాక నేడు

పెనమలూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు పోరంకిలోని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఇంటికి రానున్నారు. ఉదయం 9.20కి చేరుకొంటారు. ఈ నెల మూడున వివాహమైన బోడె తనయుడు బోడె వెంకట్రాం, రీతిక దంపతులను ఆశీర్వదించనున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లను ముఖ్యమంత్రి సెక్యూరిటీ విభాగం గత రెండు రోజులుగా పర్యవేక్షించింది. మంగళవారం సెక్యూరిటీ విభాగం ఎమ్మెల్యే ఇంటి వద్ద కాన్వాయ్ ట్రయల్ నిర్వహించారు. నియోజకవర్గ టీడీపీ శ్రేణులు, జనసేన, బీజేపీ శ్రేణులు ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేశారు.

పట్టుగూళ్ల విక్రయ కేంద్రం ఇన్‌చార్జిగా వసంతరావు

హనుమాన్‌జంక్షన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : జంక్షన్ పట్టుగూళ్ల విక్రయ కేంద్రం ఇన్‌చార్జి అధికారిగా టి. వసంతరావు మంగళవారం బాధ్య తలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన కేంద్రం మార్కెటింగ్ అధికారి దు ర్గారావు గత నెలాఖరున వీఆర్ఎస్ తీసుకోవడంతో ఆయన స్థానంలో వసంతరావును ఇన్‌చార్జిగా నియమించారు. ఈ కేంద్రంలోనే వసంతరావు టెక్నికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. రెగ్యులర్ అధికారి నియమి తులయ్యే వరకు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తారని పట్టుపరిశ్రమ విభాగం జిల్లా అధికారులు తెలిపారు.

ది కృష్ణాజిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సమితి లిమిటెడ్
పాల ఉత్పత్తుల కర్మాగారము : విజయవాడ

అద్దెకు ప్రకటన

పాల శీతల కేంద్రము - హనుమాన్‌జంక్షన్‌లో గల శ్రీ కాకాని వెంకటరత్నం పాల ఉత్పత్తిదారుల సమావేశ మందిరమును ది. 01-04-2025 నుండి ది. 31-03-2028 వరకు 3 సంవత్సరముల కాలము అద్దెకు ఇచ్చుటకు గాను కొటేషనులు ఆహ్వానించబడుచున్నవి.

షెడ్యూలు సరఫరా ది. 05-03-2025 నుండి ది. 15-03-2025 వరకు హనుమాన్ జంక్షన్ పాలశీతలకేంద్రము, మేనేజరు గారి వద్ద నుండి ఆఫీసు పని వేళలలో రూ. 10,000 D.D. ను. K.D.M.P.M.A.C.U.Ltd., Vijayawada పేరున చెల్లించి పొందవచ్చును. ధరవత్తు సొమ్ము రూ.1,50,000/- మొత్తము D.D. రూపములో చెల్లించవలెను. (ఈ రూ. 1,50,000/- లు D.D. తెరవబడిన వెంటనే అర్హులు కానివారికి తిరిగి ఇవ్వబడును). షెడ్యూలు ది. 20-03-2025 ఉదయం గం. 10-30 నుండి గం. 11-30 ని.ల వరకు పాల ఉత్పత్తుల కర్మాగారము విజయవాడ, పరిపాలన భవనమునందు టెండరు బాక్సులో వేయవలెను. అదేరోజు మ. 12-00 గంటలకు తెరవబడును. ఈ టెండరు తేది పొడిగించుటకు / రద్దు చేయుటకు మేనేజింగ్ డైరెక్టరు వారు సర్వహక్కులు కలిగియున్నారు. వివరములకు మేనేజరు, పాలశీతల కేంద్రము - హనుమాన్‌జంక్షన్ వారిని సంప్రదించగలరు.

ముఖ్య కార్యనిర్వహాకులు



కేకు కట్ చేస్తున్న యార్లగడ్డ సతీష్

ఘనంగా యార్లగడ్డ సతీష్ జన్మదిన వేడుకలు

గన్నవరం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సోదరుడు సతీష్ జన్మదిన వేడుకలు గన్నవరం క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఘనంగా జరిగాయి. టీడీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన కేకును ఆయన కట్ చేసి అందరికి పంచిపెట్టారు. అందరి సంతోషాన్ని కోరుకునే యువ నాయకుడు సతీష్ అని పలువురు పేర్కొన్నారు. టీడీపీ నాయకులు నీరుకొండ విజయ్ కుమార్, గొట్టిపూళ్ళ శ్రీనాద్, కంభంపాటి సాయి, తుమ్మల లక్ష్మణరావు, మాదల సత్య కుమార్, పులపాక దేవకుమార్, రాంబాబు, సాయి తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ నారయ్యను సత్కరిస్తున్న బాపులపాడు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది

పీహెచ్‌సీ వైద్యుడికి ఘనంగా వీడ్కోలు

హనుమాన్‌జంక్షన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): బాపులపాడు పీహెచ్‌సీ వైద్యుడు పుట్టి నారయ్యకు వైద్య సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. నారయ్య ఇన్‌సర్వీసులో భాగంగా ఉన్నత చదువులకు వెళుతున్నారు. ఈ సందర్భంగా మంగళవారం పీహెచ్‌సీ ఆవరణలో వైద్యాధికారి మంజూషా అధ్వర్యంలో వీడ్కోలు సభ నిర్వహించారు. నారయ్యను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో ఫణికుమార్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆశాలు అందుబాటులో ఉండాలి

ప్రభుత్వ అందిస్తున్న వైద్యసాయాన్ని ఆశ వర్కర్లు ప్రజలకు అందేలా చూడాలని బాపులపాడు పీహెచ్‌సీ వైద్యాధికారి మంజూషా తెలిపారు మంగళవారం పీహెచ్‌సీలో ఆశా డే నిర్వహించారు. ఆశా వర్కర్లు నిర్వహిస్తున్న బాధ్యతలు, వైద్యసేవలపై మంజూషా సమీక్ష చేశారు. ఈ సమావేశంలో డాక్టర్ నారయ్య, సీహెచ్‌వో ఫణికుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : కానుమోలు జడ్పీ హైస్కూల్, వేలేరు హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన హోటల్ యజమాని చింతల కోటేశ్వరరావు మంగళవారం అల్పాహారం అందించారు. సాయంత్రం పూట పాఠశాలలో నిర్వహిస్తున్న స్టడీ క్లాసులకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షలు ముగిసే వరకు చింతల కోటేశ్వరరావు అల్పాహారం అందించడానికి ముందుకు వచ్చినట్లు కానుమోలు పాఠశాల హెచ్‌ఎం పద్మజా, వేలేరు హెచ్‌ఎం విజయ్, ఉపాధ్యాయులు తెలిపారు.

పారిశ్రామిక అభివృద్ధికి ఆద్యుడు వెలగపూడి

ఉయ్యూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : చక్కెర పరిశ్రమ స్థాపించి పారిశ్రామిక అభివృద్ధికి కేసీపీ సంస్థల వ్యవస్థాపకుడు వెలగపూడి రామకృష్ణ బాటలు వేశారని కేసీపీ షుగర్స్ అండ్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఎండీ ఇర్మ్‌గార్డ్ ప్రస్తుతించారు. వెలగపూడి రామకృష్ణ 129వ జయంతి పురస్కరించుకుని మంగళవారం కర్మాగార ఆవరణలో ఆయన విగ్రహానికి కర్మాగార హెడ్ సీతారామదాస్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా 54వ జాతీయ భద్రతా దినోత్సవ పతాకాన్ని ఆవిష్కరించి భద్రతా పరికరాల ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం రామకృష్ణ రిక్రియేషన్ క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇర్మ్‌గార్డ్ పాల్గొని మాట్లాడుతూ కేసీపీ కర్మాగారం ప్రస్తుత క్లిష్టపరిస్థితుల్లో సైతం రైతులు, ఉద్యోగుల ప్రయోజనం నడుపబడుతుందే తప్ప లాభాలు ఆశించి మాత్రం కాదని స్పష్టం చేశారు. రైతులు ఎక్కువ విస్తీర్ణంలో చెరకు సాగు చేయాలని, ఉద్యోగులు కూడా మరింత కష్టపడి పనిచేసి సంస్థ మనుగడకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా 25సంవత్సరాలు సర్వీసు పూర్తిచేసుకున్న వైస్ ప్రెసిడెంట్ ఐఎల్ ఫ్లోరెన్స్‌తో పాటు ఇతర ఉద్యోగులను సత్కరించారు. జాతీయ భద్రతా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. వైద్యఖర్చులు నిమిత్తం 15మంది ఉద్యోగులు, కార్మికులకు రూ. 3లక్షల ఆర్థికసాయం అందజేశారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె శ్రీనివాసరావు, జీఎంలు పున్నారావు, చంద్రబాబు, సంపత్‌కుమార్, వెంకటేశ్వర్లు, నరేంద్ర, అనీస్, షుగర్‌కేన్ గ్రోయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌వీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



కేసీపీ చక్కెర కర్మాగారం చైన్నై వైస్ చైర్మన్‌గా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఐఎల్ ఫ్లోరెన్స్‌ను సత్కరిస్తున్న కర్మాగార ఎండీ ఇర్మ్‌గార్డ్

మెరుగైన సేవలందించాలి

ఉయ్యూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మెరుగైన సేవలందించడం ద్వారా వినియోగదారుల మన్ననలు పొంది సంస్థ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని ఏపీసీపీడీసీఎల్ ఉయ్యూరు డివిజన్ ఈఈ డి కృష్ణనాయక్ అన్నారు. జాతీయ లైన్‌మేన్ దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావే శంలో డివిజన్ పరిధిలో ఉత్తమ సేవలం దించిన 40 మంది లైన్‌మేన్‌లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తున్న సాంకేతిక సిబ్బంది సేవలు ఎనలేనివని కొనియాడారు. ఉయ్యూరు ఏడీ ఈ హేమకుమార్, ఏఈ బసవశాస్త్రులు, రూరల్ ఏఈ నాగేశ్వరరావు, చల్లపల్లి ఏఈ నాగమల్లేశ్వరరావు, అవనిగడ్డ ఏఈ సత్యనారాయణ, నాగాయలంక ఏఈ వెంకటరాజు, కోడూరు ఏఈ గోపి పాల్గొన్నారు.



ఉత్తమ సేవలందించిన లైన్‌మెన్‌లకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఉయ్యూరు ఈఈ కృష్ణనాయక్

నూతన జంటకు యార్లగడ్డ ఆశీస్సులు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : కాను మోలు సీతారాంపురం గ్రామ టీడీపీ కార్యదర్శి ప్రొద్దుటూరి గంగ రాజు కుమార్తె శ్రావ్యకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రావ్యకు సోమవారం వివాహం కాగా మంగళవారం రిసెప్షన్ వేడుక నిర్వహించారు. వేడుకలో యార్లగడ్డ వెంకట్రావు సోదరుడు సతీష్‌కుమార్ పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, నాయకులు వీరమాచనేని సత్యప్రసాద్, చెన్నుబోయిన శ్రీమన్నారాయణ, కాండ్రు అజయ్, భాగ్యారావు, ఇస్సాక్, కిరణ్ పాల్గొన్నారు.



రిసెప్షన్ వేడుకలో కేకు కట్ చేస్తున్న యార్లగడ్డ సతీష్‌కుమార్

ఆలపాటి విజయంపై కూటమి నేతల సంబరాలు

గన్నవరం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచిన కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విజయోత్సవ సంబరాలను టీడీపీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు ఆధ్వర్యం లో కేక్ కట్ చేసి అందరికి పంచారు. ఈ సందర్భంగా ఏఎంసీ మాజీ చైర్మన్ పొట్లూరి బసవరావు, జాస్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఆలపాటి గెలుపు కూటమి పాలనకు నిదర్శనమని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి సంతృప్తి చెంది అత్యధిక మెజార్టీతో ఆలపాటిని గ్రాడ్యుయేట్స్ గెలిపించారని తెలిపారు. మండవ లక్ష్మీ, జూపల్లి సురేష్, దేవినేని సులోచన రాణి, చిక్కవరపు నాగమణి, కెహెచ్ కోటేశ్వరరావు, షేక్ అబుల్యాజ్, లావు వంశీకృష్ణ, బొర్రా సాయి తదితరులు పాల్గొన్నారు. పాత గన్నవరంలో కూటమి నాయకులు ఆలపాటి విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేశారు. టౌన్ అధ్యక్షులు జాస్తి శ్రీధర్, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, కాసరనేని రంగబాబు, పాలడుగు నాని, చిమట రవివర్మ, మద్దుకూరి విజయ్‌కుమార్, కానూరి శేషు మాధవి, ఆళ్ల దమయంతి తదితరులు పాల్గొన్నారు.



కేకు తినిపించుకుంటున్న టీడీపీ నాయకులు



ఆలపాటికి మొక్కను ఇచ్చి శుభాంకాంక్షలు తెలుపుతున్న టీడీపీ మహిళా నేత సాయికల్యాణి

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : కృష్ణా-గుంటూరు జిల్లాల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను మంగళవారం పలువురు నాయకులు కలిసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. గుంటూరులోని ఆలపాటి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసిన తెలుగుమహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికళ్యాణి మొక్కను ఇచ్చి అభినందనలు తెలిపారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆలపాటిని కలిసిన ఆళ్ల గోపాలకృష్ణ, వేగిరెడ్డి పాపారావు, చింతల వెంకటశివఅప్పారావు టీడీ జనార్దన్, మాణిక్యాలరావులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09240, 99854 11733, 99854 09286

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234



GOLD FINANCE

» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999

AJB-209309

HOUSE FOR SALE

» సింగ్ నగర్, ప్రకాష్ నగర్‌లో పుచ్చపల్లి సుందరయ్య స్కూల్ ప్రక్కన గల వంగవీటి మోహనరంగా కమ్యూనిటీ హాల్ ఎదురు సందులో 72 గజాలలో G+2 (2 BHK) బిల్డింగ్ అమ్మకము. సెల్ : 789 32 99337

AJB - 9179

FLATS FOR SALE

» న్యూలాంచింగ్ ఆఫర్ ఓపెన్ ఫ్లాట్స్, డూప్లెక్స్ విల్లాస్ విజయవాడ నడిబొడ్డున బందరురోడ్, తాడిగడప ఐస్‌క్రీమ్ ఫ్యాక్టరీ దగ్గర, తారురోడ్డు ఫేసింగ్ 133, 150, 200 గం. ఫ్లాట్స్ గ.27,500/- 3 BHK విల్లా 85 లక్షల నుంచి బ్యాంక్‌లోన్ Hyma Prasad ✆ 99596 45468

AJB- 519

WANTED

» విజయవాడ మరియు తాడేపల్లిలో స్త్రీ/పురుషులు సెక్యూరిటీ గార్డ్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్, ఆయాలు కావలెను. సంప్రదించండి : ✆ 82978 71278

AJB- 209363

» మెట్రో పాలిటన్ హోటల్ విజయవాడకు స్టాఫ్ కావలెను. 1) ఎలక్ట్రీషియన్ 2) ప్లంబర్, 3) చైనీస్ చెఫ్, 4) హౌస్ కీపింగ్ బాయ్స్, 5) సెక్యూరిటీ గార్డ్స్, ఆకర్షణీయమైన జీతం. సంప్ర. 72888 85598

AJB - 1389

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.


మేనేజర్ - ఏడివిటి





పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద,
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 01166

పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777,
వన్‌టౌన్, భవానిపురం : 99854 09286, పెనమలూరు : 99854 09240,
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

చెట్టుకు కాసిన కాయలు, రుద్రాక్షలు

అబ్బుర పరుస్తున్న రుద్రాక్ష చెట్టు

- నాగాయలంకలో విరగకాస్తున్న త్రిముఖి రుద్రాక్షలు
- భక్తులకు ఉచితంగా అందజేస్తున్న రైతు తలశిల



అవనిగడ్డ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): కృష్ణాజిల్లా నాగాయలంక మండలంలోని స్వచ్ఛ నాగాయలంకలో భాగంగా 2016లో గ్రామ ప్రముఖుడు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త తలశిల వెంకట నరసింహారావు (తాతయ్య) ఇంటి వద్ద నాటిన రుద్రాక్ష మొక్క నేడు వృక్షంగా మారి వందల సంఖ్యలో రుద్రాక్ష కాయలు కాస్తూ అబ్బుర పరుస్తోంది. అప్పట్లో నాగాయలంకలోని ఆలయాల వద్ద నాటేందుకు రుద్రాక్ష మొక్కలను తీసుకురాగా, తన ఇంటి వద్ద ఒక మొక్కను పెంచుతానంటూ ఆయన ఆసక్తిగా తీసుకున్న మొక్కను శ్రద్ధగా పోషణ చేయటంతో నేడు త్రిశూలాకృతిలో మూడు ప్రధాన కొమ్మలు వేసి గడిచిన ఏడాదిగా కాయలు ఇస్తుందని నరసింహారావు తెలిపారు. ఈ కాయ లోపలి గింజలను తీసి చూడగా, ఎక్కువ భాగం త్రిమూర్తుల అవతారంగా భావించే త్రిముఖ రుద్రాక్షలే వస్తుండటం విశేషం.

ఉచితంగా పంపిణీ

తన ఇంటి వద్ద కాస్తున్న త్రిముఖి రుద్రాక్షలను రైతు నరసింహారావు అడిగిన వారికి లేదనకుండా ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. మార్కెట్‌లో ఒక్కో త్రిముఖి రుద్రాక్ష విలువ రూ.400 నుంచి రూ.1000 మధ్య ఉందని, అలాంటి రుద్రాక్షలు తన పెరటిలో ఉండటం అదృష్టంగా భావించి దేవాలయాలకు, భక్తులకు ఉచితంగా అందిస్తున్నట్టు రైతు తెలిపారు. తన పెరట్లో నాటిన రుద్రాక్ష మొక్క నేడు చెట్టుకు త్రిశూలాకృతిలో మూడు కాండాలు వేయటం, కాసే కాయలు కూడా త్రిముఖ రుద్రాక్షలు కావటం యాదృచ్ఛికమన్నారు. స్వచ్ఛ నాగాయలంక సొసైటీ వారు కన్యకా పరమేశ్వరీ ఆలయం వద్ద ఒకటి, తనకో మొక్కను ఉచితంగా ఇచ్చారని, ఆలయంలో నాటిన మొక్క నేడు ఇదే ఎత్తుకు పెరిగినా, తన ఇంటి వద్ద నాటిన చెట్టుకే కాయలు కాయటం మొదలు పెట్టిందని ఆయన తెలిపారు.



ఉద్యోగులతో మాట్లాడుతున్న ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల

సీఎం దృష్టికి ఉద్యోగుల సమస్య

- ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు

బస్‌స్టేషన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీలో సేవలందిస్తూ వివిధ కారణాలతో వైద్యపరంగా అనర్హులైన వారి సమస్యను పరిష్కరించేందుకు సీఎం దృష్టికి తీసుకువెళతామని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. మంగళవారం విజయవాడలోని ఆర్టీసీ కార్యాలయంలో తనను కలవడానికి వచ్చిన 50 మంది ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడారు. వీరంతా వివిధ కారణాలతో వైద్యపరంగా అనర్హులయ్యారు. 2015 నుంచి 2019 వరకు వివిధ కారణాలతో మెడికల్ అన్‌ఫిట్ అయి 175 మంది ఉద్యోగులు ఫైదొలగారు. వారిలో 50 మంది కొనకళ్లను కలిశారు. వీరిలో కొంతమంది చనిపోయిన వారి పిల్లలూ వచ్చారు. గత ప్రభుత్వం తమ సమస్యలు వినలేదని, కూటమి ప్రభుత్వమైనా ఉద్యోగాలు కల్పించాలని కోరారు. నారాయణరావు స్పందిస్తూ విషయాన్ని సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా ప్రయత్నిస్తానన్నారు.

ఇనామ్ భూముల రిజిస్ట్రేషన్లపై నిషేధం ఎత్తివేయాలి

- అసెంబ్లీలో కోరిన ఎమ్మెల్యే తాతయ్య



జగ్గయ్యపేట, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): దేవదాయశాఖ ఇనామ్ భూముల రిజిస్ట్రేషన్లపై విధించిన నిషేధం ఎత్తివేతపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అసెంబ్లీలో మంగళవారం కోరారు. భూముల రీసర్వే విషయంలో రెవెన్యూ అధికారులు తప్పనిసరిగా డాక్యుమెంట్లను, లింక్ డాక్యుమెంట్ల ఆధారంగా చూడాలని, అనుభవంలో ఉన్నవారి ఆధారంగా భూ కేటాయింపులు చేయవద్దన్నారు. ఇనామ్ భూ ములను నిషేధిత జాబితాలో చేర్చటం వల్ల లక్షలాది మంది ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఒకసారి నిషేధం ఎత్తివేతకు ప్రయత్నించిందని, రెవెన్యూ మంత్రిని, ముఖ్యమంత్రిని ఇదే విషయంపై కలిసి కోరామన్నారు.



నెట్టెంకు స్వీట్లు తినిపించి సంతోషం వ్యక్తం చేస్తున్న పార్టీ నేతలు

ఆలపాటి విజయం.. నెట్టెం నివాసంలో సంబరం

జగ్గయ్యపేట, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘనవిజయం సాధించిన సందర్భంగా విజయవాడ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం నివాసంలో పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. విజయంలో కీలకపాత్ర పోషించిన రఘురాంకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. నెట్టెం మాట్లాడుతూ సమష్టి కృషితోనే అద్భుత విజయం సాధ్యమైందన్నారు. వివిధ మండల పార్టీల ప్రతినిధులు కట్టా నరసింహారావు, మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధా, గట్టిడి దుర్గాప్రసాద్, ఆవుల రామారావు, కళావతి, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కన్నెబోయిన రామలక్ష్మి, ఏ రాణి, సంకా వెంకట్రావు, సయ్యద్ అన్వర్ పాల్గొన్నారు.

యూత్ పార్లమెంట్ పోటీల్లో పాల్గొనండి

- ఎన్టీఆర్ జిల్లా ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రమేష్

కలెక్టరేట్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి యూత్ పార్లమెంట్ పోటీలను గుంటూరులోని టీజేపీఎస్ కళాశాలలో నిర్వహిస్తున్నట్టు ఎన్టీఆర్ జిల్లా ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కొల్లేటి రమేష్ తెలిపారు. ఈ మేరకు ఒక పోస్టర్‌ను ఎన్ఎస్ఎస్ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల నుంచి 18 నుంచి 25 ఏళ్ల మధ్యనున్న వారెవరైనా పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. మై భారత్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని నిమిషం నిడివున్న 'వాట్ డస్ వికసిత్ మీన్ టూ యూ' అనే అంశంపై వీడియో చేసి మార్చి 9న అర్ధరాత్రి 11.59 గంటల్లోపు అప్‌లోడ్ చేయాలన్నారు. వీటన్నింటినీ స్క్రీనింగ్ చేసి 5 జిల్లాల నుంచి ఎంపికైన వాళ్లకి జిల్లాస్థాయిలో టీజేపీఎస్ కళాశాల, గుంటూరులో 150 విద్యార్థులకు పోటీ ఉంటుందన్నారు.

జీవాలకు గాలి సోకనీయొద్దు..!

గాలికుంటు, బ్రూసెల్లోసిస్ వ్యాధులతో జీవాలకు కష్టం.. పాడిరైతులకు నష్టం



ప్రస్తుతం జిల్లాలో పాడిగేదెలకు, ఆవులకు, ఆబోతులకు గాలికుంటు, బ్రూసెల్లోసిస్ వంటి వ్యాధులు సోకుతున్నాయి. వాటి ప్రభావంతో జీవాలు అనారోగ్యం బారిన పడటంతోపాటు పాడిరైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. కావున ప్రభుత్వం నెలాఖరులోగా ఉచితంగా అందిస్తున్న టీకాలు వేయించాలని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కామని శ్రీనివాసరావు తెలిపారు. ఆయా వ్యాధులు, చికిత్స, నివారణ వంటి వివరాలను ఆయన సవిరంగా తెలియజేశారు.

- ఆంధ్రజ్యోతి,కృష్ణలంక



గాలికుంటు వ్యాధి

ఈ వ్యాధి 'పికోర్నా' అనే వైరస్ వల్ల వ్యాపిస్తుంది. కలుషితమైన గాలి, పాల ద్వారా దూడలకు వ్యాపిస్తుంది. ఇది ఏడాది పొడవునా కనిపించినప్పటికీ ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్‌లో ఎక్కువగా ఉంటుంది. దేశవాళీ పశువులతో పోలిస్తే సంకర జాతి పశువులకే ఎక్కువగా వస్తుంటాయి. పాల ఉత్పత్తి తగ్గుతుంది. పశువుల నోటి వెంట చొంగ కారడం, నోరు, కాళ్లగిట్టల మధ్య బొబ్బలు పడి పుండ్లుగా మారి నడవలేకపోవడం, గిట్టలు ఊడిపోవడం జరుగుతుంది. చర్మం గరుకుగా, వెంట్రుకలు బిరుసుగా ఉండటం, జ్వరం 104 నుంచి 106 డిగ్రీల ఫారన్‌హీట్ ఉండటం, నోటి పుండ్లతో మేత మేయలేక నీరసపడిపోవడం, ఆడ పశువుల్లో వంధత్వం ఏర్పడుతుంది. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే యాంటీబయాటిక్స్ వాడి ఇతర సూక్ష్మ జీవుల నుంచి కలిగే దుష్ఫలితాలను తగ్గించటం, నోటి పుండ్లకు గ్లిసరిన్, బోరిక్ యాసిడ్ మిశ్రమాన్ని రాయాలి. కాలి పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావకంతో కడిగి జింక్ ఆక్సైడ్, వేప నూనె మిశ్రమాన్ని రాయాలి. తేలికగా జీర్ణమయ్యే మెత్తని పచ్చగడ్డి, నానబెట్టిన లేదా ఉడికించిన మెత్తని పదార్థాలు, బెల్లం, ఉప్పుతో కూడిన గంజి, మడ్డి కూడు ఆహారంగా ఇస్తే మంచిది. అసలు ఇలాంటి వ్యాధులు ప్రబలకుండా జీవాలకు 4 నెలల వయస్సులో గాలికుంటు నివారణ టీకాలు, 4 వారాలకు బూస్టర్ డోస్ టీకా, ఏడాదికొకసారి నివారణ టీకాలు వేయించాలి. వ్యాధిసోకిన పశువులను ఇతర పశువులతో కలవకుండా ఉంచాలి. సంతలకు పంపకుండా ఉంచాలి. షెడ్లను 4శాతం సోడా ద్రావకంతో కడగాలి. దూడలకు వ్యాధి సోకిన తల్లి పాలు తాగించకూడదు. కొత్తగా కొన్న పశువులను 3 నెలలు వేరుగా ఉంచి తర్వాత మాత్రమే మందలో కలపాలి. వ్యాధి సోకిన పశువుల పాలు, మనుషులు తాగేటప్పుడు బాగా వేడిచేసి తాగాలి.

బ్రూసెల్లోసిస్ వ్యాధి

ఈ వ్యాధి బ్రూసెల్లా అబారుటస్ అనే బాక్టీరియా నోరు, చర్మం, సంభోగ సమయంలో ఒక పశువు నుంచి వేరే పశువుకు సోకుతుంది. గర్భకోశం నుంచి స్రవించే మట్టు, మలినమైన తోక ద్వారా కూడా ఈ వ్యాధి సంక్రమించే అవకాశం ఉంది. దీన్ని కంటాజియస్ అబార్షన్, బాంగ్స్ వ్యాధి అని కూడా పిలుస్తారు. పశువుల నుంచి మనుషులకు కూడా ఇది సోకి 'అండ్యులెంట్‌ఫీవర్' అనే వ్యాధిని కలుగచేస్తుంది. పశువులకు ఈ వ్యాధి సోకటం వల్ల పాల ఉత్పత్తి తగ్గటం, పునరుత్పత్తి, సామర్థ్యం తగ్గటం, ఈసుకుపోవటం, మాయ వేయకపోవటం, 10 నుంచి 20 రోజుల పాటు ఎర్రమట్టు పడుతుంది. ఆబోతుల్లో వృషణాలు, మోకాళ్లు, గిట్టల వద్ద వాపు వస్తుంది. అయితే ఈ వ్యాధికి చికిత్స లేదు కేవలం నివారణ ఒకటే మార్గం. ఈసుకు పోయిన పిండాన్ని, మాయను గర్భాశయ ద్రవాలను జాగ్రత్తగా నిర్మూలించి మలినమైన చెత్తను కాల్చివేయాలి లేదా లోతైన గోతిలో సున్నం చల్లి పాతిపెట్టాలి. వ్యాధి నివారణ టీకాలు 4 నుంచి 8 నెలల వయసున్న ఆడదూడలకు వేయాలి. పశువుల మందలకు రక్తపరీక్ష చేసి బ్రూసెల్లోసిస్ వ్యాధికి పాజిటివ్ ఫలితం వస్తే ఆయా పశువులను మందనుంచి తప్పించాలి. ఈ వ్యాధికి గురైన పశువుల పాలను బాగా మరగ కాచి తాగాలి. ఈ వ్యాధి నిర్ధారణ ఎలా చేస్తారంటే పశువుల్లో పాల పరీక్ష, ఆబోతుల్లో ప్రతి ఏడాది రక్త పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ చేస్తారు. అలాగే మృత పిండం, పడిపోయిన మాయను సూక్షిదర్శిని ద్వారా పరీక్ష చేసి నిర్ధారిస్తారు. పశువులతో సన్నిహితంగా ఉండే పశువుల యజమానులు, పశువుల కాపరులు, పశువైద్యులు, కబేళాలో పనిచేసే సిబ్బంది, మాంసం దుకాణాల్లో పనిచేసేవారికి, పాలు కాయకుండా పచ్చిపాలు తాగేవారికి ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. వీటి లక్షణాలు ఎలా ఉంటాయంటే తరచుగా జ్వరం, ఒళ్లు తడిచే చెమటలు, చలి, తలనొప్పి, కీళ్లనొప్పులు, వృషణాల వాపు, నీరసించి బరువు తగ్గటం జరుగుతుంది. ఈ వ్యాధుల నిరోధక టీకాలు పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో రైతుల వద్దకే వచ్చి పశువులకు ఉచితంగా ఈనెలాఖరు వరకు వేస్తున్నారు. రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కామని శ్రీనివాసరావు కోరుతున్నారు.

రైతులు బలపడటమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ జేసీ సునీత

గుణదల, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టపడి రైతు పండించిన పంట ఇంటికి చేరడం, పంట లాభసాటిగా ఉండేందుకు అనుసరించాల్సిన వ్యూహాలను తెలియజేసేందుకు కూటమి ప్రభుత్వం పలు అంశాలను ఆచరణలోకి తీసుకురావడం జరుగుతుందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ కమిషనర్ జె.సునీత తెలిపారు. విజయవాడ రూరల్ మండలంలోని నున్న, పాతపాడు గ్రామాల్లో మంగళవారం ఆమె పర్యటించి ఆయా గ్రామాల్లో నిర్మించిన ఫాంపాండ్, రింగ్ ట్రెంచ్, సరిహద్దు కందకం, వ్యక్తిగత సోక్ పిట్, వ్యక్తిగత కంపోస్ట్ పిట్, పశువుల షెడ్, హార్టికల్చర్ ప్లాంటేషన్ పనులు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించే పంటను చేతికి చిక్కించుకోవడంలో చాలావరకు వైఫల్యం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ప్రధాన కారణం సదరు అంశాలపై వస్తున్న మార్పులు తెలియకపోవడమేనన్నారు. ప్రభుత్వ పరంగా రైతులకు అందించాల్సిన మెళకువలను తెలియజేసేందుకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. డ్వామా పీడీ ఏ రాము, విజయవాడ రూరల్ మండల పరిషత్ అధికారి పి.మురళీ కృష్ణ ప్రసాద్, నున్న, పాతపాడు పంచాయతీ కార్యదర్శులు డి.శ్రీనివాసరావు, పి.కోటిలింగమ్మ పాల్గొన్నారు.



ఫాంపాండ్, రింగ్ ట్రెంచ్, సరిహద్దు కందకం, వ్యక్తిగత కంపోస్ట్ పిట్‌ను పరిశీలిస్తున్న జాయింట్ కమిషనర్ జె.సునీత, డ్వామా పీడీ రాము, అధికారులు



ఏడీసీ అధికారులతో ప్రపంచ బ్యాంకు బృందం సమావేశం

అమరావతిలో ప్రాజెక్టుల రూపకల్పనపై చర్చ

- ప్రపంచబ్యాంకు ప్రతినిధులతో ఏడీసీ అధికారుల సమావేశం

కలెక్టరేట్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో ప్రపంచ బ్యాంకు రుణంతో చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల నిర్మాణాలపై అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) అధికారులతో ప్రపంచ బ్యాంకు బృందం మంగళవారం సమావేశమయ్యారు. ఏడీసీ సీఎండీ డీ లక్ష్మీపార్థసారథితో బ్యాంకు ప్రతినిధులు తాము రుణం మంజూరుచేస్తున్న ప్రాజెక్టు నిర్మాణాలతో స్థూలంగా చర్చించారు. ముఖ్యంగా అమరావతికి కావాల్సిన తాగునీటి సరఫరాపై చర్చించారు. ఈ వ్యవస్థకు ముఖ్యమైన మౌలిక సదుపాయాల రూపకల్పనపై వివరాలడిగి తెలుసుకొన్నారు. ఇక్కడ నివసించే ప్రజలకు తాగునీటి లభ్యతకున్న అవకాశాలు, నీటిశుద్ధి, పంపిణీ పద్ధతులపై ఏడీసీ అధికారులు దృశ్యమాధ్యమం ద్వారా బ్యాంకు ప్రతినిధులకు వివరించారు. వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లు, ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణానికి టెండర్లు రూపొందించామన్నారు. ప్రపంచ బ్యాంకు లీడ్ ట్రాన్స్‌పోర్ట్ స్పెషలిస్ట్ గెరాల్డ్ పాల్ ఆలివియర్, సీనియర్ అర్బన్ స్పెషలిస్ట్ క్వింగ్యున్ షెన్, సీనియర్ వాటర్ అండ్ శానిటేషన్ స్పెషలిస్ట్ శ్రీనివాసరావు పొడిపిరెడ్డి, సేకరణ నిపుణుడు వేదమూర్తి, ఏడీసీ సూపరింటెండింగ్ ఇంజినీరు బి.నరసింహమూర్తి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్లానింగ్ అండ్ డిజైన్ హెడ్ డాక్టర్ కె.వి.గణేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు వి.శ్రీనివాసరావు, సీనియర్ ఇన్‌ఫ్రా ప్లానర్ ఎ.పవన్‌కుమార్, సీనియర్ ఇన్‌ఫ్రా ఇంజినీర్ అవ్వారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

23న అమరావతి చిత్రకళా వీధి

- రాజమహేంద్రవరంలో ప్రతిష్ఠాత్మక కళా ప్రదర్శన

విజయవాడ కల్చరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం యునైటెడ్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ సహకారంతో 'అమరావతి చిత్రకళా వీధి' పేరుతో ప్రతిష్ఠాత్మక వార్షిక చిత్రకళా ప్రదర్శనను ఈ నెల 23న రాజమహేంద్రవరంలో ఉదయం 7 నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహించనుంది. దీంతో రాష్ట్ర చిత్రకళారంగానికి జాతీయ గుర్తింపు తేవడమే కాకుండా, దేశవ్యాప్తంగా కళాకారులకు స్థిరమైన, లాభదాయకమైన వేదికగా నిలుస్తుంది. తమ కళాకృతులను ప్రదర్శించేందుకు, విక్రయించేందుకు ఆసక్తి ఉన్న చిత్రకారులు అమరావతిఆర్ట్‌ఫెస్టివల్.కామ్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలి. ఇందుకు రూ. వెయ్యి చెల్లించాల్సి ఉంటుంది. ఈ రుసుము ద్వారా దామర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీ పునరుద్ధరణకు నిధులు సమకూర్చి, రాష్ట్ర కళా వారసత్వాన్ని అభివృద్ధి చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం భాషా సంస్కృతిక శాఖ సంచాలకుడు ఆర్.మల్లిఖార్జునరావు తెలిపారు. కళాకారులు తమ పేరు నమోదు చేసుకోవాల్సిన చివరి తేదీ మార్చి 16 అని తెలిపారు.

వాహనాల విడుదలకు పాత నిబంధనలు అమలు చేయాలి

- లారీ యజమానుల సంఘం

వన్‌టౌన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాలకు గురైన వాహనాలను విడుదల చేయటంలో గతంలో రాష్ట్ర డీజీపీ ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని ది ఆంధ్రప్రదేశ్ లారీ యజమానుల సంఘం ప్రతినిధులు డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను కోరారు. ఈ సందర్భంగా ఆలిండియా మోటార్ ట్రాన్స్‌పోర్టు కాంగ్రెస్ సౌత్ జోన్ ప్రెసిడెంట్ వై.వి.ఈశ్వరరావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గతంలో 304ఏ సెక్షన్ మేరకు వాహనాలను కోర్టుకు పంపేవారని, దీంతో యజమానులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా అప్పటి డీజీపీ లారీకి డాక్యుమెంట్లన్నీ సక్రమంగా ఉంటే స్టేషన్ నుంచే విడుదల చేయాలని ఉత్తర్వులిచ్చారన్నారు. అయితే ప్రస్తుతం అనేక పోలీసు స్టేషన్లలో ఈ ఉత్తర్వులు అమలు చేయటం లేదన్నారు. అదేమంటే పాత సర్క్యులర్‌తో సంబంధం లేదని చెపుతున్నారన్నారు. ఈ అంశాన్ని పరిశీలించి గతంలో జారీ చేసిన ఉత్తర్వుల మేరకు వాహనాల విడుదలకు చర్యలు తీసుకునేందుకు కొత్త సర్క్యులర్‌ను జారీ చేయాలని కోరామన్నారు. డీజీపీని కలిసిన వారిలో కృష్ణాజిల్లా లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు ఎస్.రాజా, ప్రధాన కార్యదర్శి ఏవీవీ సత్యనారాయణ ఉన్నారు.

డీఆర్‌డీఏ పీడీగా హరిహరనాథ్

మచిలీపట్నం, మారి 4 (ఆంధ్రజ్యోతి): కృష్ణాజిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఏ) పీడీగా వై హరిహరనాథ్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఈనెల 3వతేదీన జీవోనెంబరు 111ను జారీచేసింది. ఏపీఎస్‌హెచ్‌సీఎల్ విజయవాడలో డెప్యూటీ జనరల్ మేనేజరుగా పనిచేస్తున్న ఆయన్ను కృష్ణా డీఆర్‌డీఏ పీడీగా నియమించారు. ఏడాది నుంచి డీఆర్‌డీఏ పీడీ పోస్టు ఖాళీగానే ఉంది. ఇంతకాలం ఇన్‌చార్జిల పాలనలోనే కొనసాగింది.



కొండపై బుకింగ్

- స్టాల్ ఏర్పాటులో భారీగా ముడుపులు
- అంతా ఆ అధికారి కన్నుసన్నల్లోనేనంటున్న ఉద్యోగులు

ఇంద్రకీలాద్రి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): దుర్గగుడి ప్రాంగణంలోని శివాలయానికి వెళ్లే మార్గంలో ఏర్పాటు చేసిన ఓ బుక్ స్టాల్ వ్యవహారంలో భారీగా ముడుపులు చేతులు మారినట్టు పలువురు ఉద్యోగులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో ఓ ఉన్నతాధికారి అంతా తానై వ్యవహరించారని ఆరోపిస్తున్నారు. తొలగించిన ప్రదేశంలో షాపు ఇవ్వకూడదని చెప్పినా పట్టించుకోకుండా తాను చెప్పినట్టు చేయాలని ఒత్తిడి తెచ్చారని వాపోతున్నారు. కొండపై ఎలాంటి దుకాణాలు కేటాయించకూడదని నిబంధనలున్నాయి. కానీ ఈయనతో పాటు మరో కిందిస్థాయి అధికారి తమ ఇష్టానుసారంగా షాపు కేటాయించారు. షాపు నిర్వాహకులు పూజా సామగ్రి, పుస్తకాలకు భక్తుల వద్ద నుంచి అధిక రుసుం వసూలు చేస్తున్నారు. దీనిపై గత సోమవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'కొండపై అనధికార బుక్‌స్టాల్' కథనం ప్రచురితమైంది. స్పందించిన దేవస్థానం కార్యనిర్వాహణాధికారి, దేవదాయ శాఖ కమిషనర్ ఆదేశాలతో అధికారులు విచారణ చేపట్టి ఉద్యోగులను వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ షాపు ఏర్పాటు వ్యవహారంలో సుమారు రూ.6, నుంచి 7లక్షల వరకు లావాదేవీలు జరిగినట్టు విమర్శలు వస్తున్నాయి. దేవస్థానం ఉన్నతాధికారి పూర్తి విచారణ చేస్తే అసలు విషయాలు బయటకు వస్తాయని పలువురు ఉద్యోగులు చెబుతున్నారు.

షాపుల కేటాయింపులో నిబంధనలుండవా?

కనకదుర్గానగర్‌లో గతంలో ఉన్న షాపులు అభివృద్ధి పనుల కారణంగా తొలగించారు. వారిలో ఎక్కువ మంది దేవస్థానానికి అద్దె బకాయిలుండటంతో కార్యనిర్వహణాధికారి బకాయిలున్నవారికి షాపులు కేటాయించలేదు. వీటిపై ఆంధ్రజ్యోతిలో పలు కథనాలు ప్రచురితమయ్యాయి. స్పందించిన ఈవో షాపుల అద్దె బకాయిలు వసూలు చేయాలని అధికారులు, ఉద్యోగులకు ఆదేశాలిచ్చారు. దీంతో కొంతమంది పూర్తి బకాయిలను చెల్లించినా మరికొందరు జాప్యం చేశారు. బకాయిలు చెల్లించిన వారికి సీరియల్ ప్రకారం ఈవో దుకాణాలు కేటాయించారు. తరువాత బకాయిలు చెల్లించిన వారికి సీరియల్ ప్రకారం కాకుండా తరువాత డబ్బులు చెల్లించిన దుకాణదారులకు కేటాయించటంపై విమర్శలు తలెత్తాయి.

బీఆర్‌టీఎస్ రోడ్డులో బీభత్సం

- రోడ్డుపై నిద్రపోతున్నవారిపై దూసుకెళ్లిన స్కార్పియో
- ఇద్దరికి తీవ్ర గాయాలు, మరో ఇద్దరికి స్వల్ప గాయాలు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఎన్ పురం పోలీసులు



ప్రమాదం తరువాత బీఆర్‌టీఎస్ రోడ్డు మధ్యలో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లు

వన్‌టౌన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): వారంతా పగలు వివిధ ప్రాంతాల్లో పనులు చేసి రాత్రి సమయానికి బీఆర్‌టీఎస్ రోడ్డు మధ్యలో నిద్రపోతున్నారు. వారు గాఢనిద్రలో ఉండగా తెల్లవారు జామున స్కార్పియో వాహనం వారిపైకి దూసుకెళ్లింది. దీంతో వారంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఈ వాహనం నలుగురిపై దూసుకెళ్లడంతో ఇద్దరికి తీవ్ర గాయాలవగా, మరో ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా ప్రాంతానికి వెళ్లి బాధితులను చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈనెల 2న తెల్లవారు జామున 5 గంటలకు శారదా కాలేజీ సమీపంలోని బీఆర్‌టీఎస్ రోడ్డుమధ్యలో సుమారు 60, 70 మంది వలస కార్మికులు గాఢనిద్రలో ఉన్నారు. ఆ సమయంలో సీతన్న పేట గేట్ వైపు నుంచి స్కార్పియో వాహనం అతి వేగంగా వెళుతూ రోడ్డు మధ్యలో నిద్రపోతున్న వారిపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. ఆ సమయంలో వాకర్స్, స్థానికులు గమనించి పోలీసులకు తెలిపారు. అప్పటికే ఆ వాహనం వేగంగా పడవలరేవు వైపునకు దూసుకెళ్లింది. పోలీసులు ఘటనా ప్రాంతానికి వెళ్లి వివరాలు తెలుసుకుని బాధితులను చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో ఇద్దరికి కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలైనట్టు సమాచారం. స్థానికులు మాత్రం తీవ్ర గాయాలైనవారు మృత్యువాత పడే అవకాశం ఉందని చెబుతున్నారు. పోలీసులు 337 సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా ప్రదేశంలో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. నలుపు రంగు స్కార్పియో వాహనంతో పాటు నెంబరును కూడా గుర్తించినట్టు తెలుస్తుంది. కారులో సుమారు ముగ్గురు, నలుగురున్నట్లు సమాచారం.

ఉద్యోగాలకు వయోపరిమితి

45 ఏళ్లకు పెంచాలి

- ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేంద్రబాబు

భారతీనగర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కొన్నేళ్లుగా నోటిఫికేషన్ విడుదల కాకపోవడంతో నిరుద్యోగులు చాలామంది అనర్హులుగా మిగిలిపోయారని వారిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో ఏపీపీఎస్సీతో పాటు ఇతర ఏజెన్సీలు నిర్వహించే డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ఉద్యోగాలకు వయోపరిమితిని 45ఏళ్లకు పెంచేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో యూనిఫాం సర్వీసులకు 4 ఏళ్లు, యూనిఫాం సర్వీసెస్‌కు (పోలీస్, అగ్నిమాపక, ఇతర భద్రతా శాఖలు) ఉన్న గరిష్ఠ వయోపరిమితిని రెండేళ్లు పెంచగా, నాన్ యూనిఫాం ఉద్యోగాల గరిష్ఠ వయో పరిమితిని 34 ఏళ్ల నుంచి 42 ఏళ్లకు పెంచుతూ ఉత్తర్వులు జారీచేశారన్నారు. 42 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి స్వాగతిస్తున్నామని, నాన్ యూనిఫాం సర్వీసెస్‌కు 45 ఏళ్లకు పెంచాలని కోరారు.



బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్‌బర్డ్	110, 119, 130
చికెన్ విత్ స్కిన్	210
చికెన్ స్కిన్‌లెస్	220

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 430

ఖోఖో పోటీల్లో ఎస్‌పీఎస్ విద్యార్థుల ప్రతిభ


విజేతగా నిలిచిన ఎస్‌పీఎస్ ఖోఖో జట్టు

గుడివాడ, మార్చి 4(ఆంధ్రజ్యోతి) : గన్నవరంలోని ఎన్టీఆర్ యూనివర్సిటీలో నిర్వహించిన హెచ్‌సీఎల్, హీల్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో గుడివాడ ఎస్‌పీఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఖోఖో జట్టు విజేతగా నిలిచిందని ఖోఖో అసోసియేషన్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక ఎస్‌పీఎస్ ఉన్నత పాఠశాలలో విజేత జట్టును మంగళవారం ఆయన అభినందించారు. మే నెలలో జరుగనున్న సౌత్ జోన్ ఖోఖో పోటీల్లో ఎస్‌పీఎస్ జట్టు పాల్గొంటుందని తెలిపారు. విజేత జట్టును విద్యాకమిటీ చైర్మన్ తేలు శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు ఎస్.శ్రీనివాసరావు, అంతర్జాతీయ ఖో-ఖో రిఫరీ మడకా ప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు.

అత్యుత్తమ సేవలే లక్ష్యం

ఘంటసాల, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ఖాతాదారులకు అత్యుత్తమ సేవలను అందిస్తున్నట్లు సప్తగిరి గ్రామీణ బ్యాంకు గుడివాడ రీజినల్ ఆఫీస్ ఎఫ్‌ఎల్‌సీ కె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. వి.రుద్రవరం గ్రామానికి చెందిన తూము శేఖర్ బాబు ఇటీవల మృతి చెందగా, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పాలసీ కలిగి ఉన్న అతడికి బీమా పరిహారంగా రూ.2 లక్షలను భార్య గోవర్ధనకు అందజేశారు. గొర్రెపాటి వెంకట రామకృష్ణ, అహోబలరావు, అయినపూడి విజయకుమార్, గొర్రెపాటి శ్రీనివాస్, వడ్లమూడి వెంకట కృష్ణారావు, జంజనం శ్రీధర్, బ్యాంక్ ఉద్యోగులు సతీష్, హరిత, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డాక్టర్ ప్రతిభకు సత్కారం

మచిలీపట్నం టౌన్ : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా మహిళా దంత వైద్యుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్రముఖ దంతవైద్యురాలు డాక్టర్ ఏ. ప్రతిభను ఘనంగా సత్కరించారు.

పీఏసీఎస్‌లలో డిజిటల్ సేవలు

● జిల్లా సహకార అధికారి చంద్రశేఖరరెడ్డి

తోట్లవల్లూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : పీఏసీఎస్‌లలో ఇ-పాక్స్ ద్వారా డిజిటల్ సేవలను ప్రోత్సహిస్తున్నామని జిల్లా సహకార అధికారి కే చంద్రశేఖరరెడ్డి అన్నారు. వల్లూరుపాలెం పీఏసీఎస్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని పీఏసీఎస్‌ల ముఖ్య కార్యనిర్వాహణాధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి కంప్యూటరీకరణ, పురోగతిపై సమీక్షించారు. డిజిటల్ సేవలతో త్వరితగతిన సేవలు అందించేందుకు వీలుంటుందన్నారు. ఏమైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే పరిష్కరించుకునేందుకు నిపుణుల కమిటీ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. జిల్లాలో వల్లూరుపాలెం పీఏసీఎస్ ప్రథమంగా మాన్యువల్ రికార్డుల నుంచి ఇ-పాక్స్‌లోకి మారి డిజిటల్ సేవలను ప్రారంభించటం అభినందనీయమని డీసీవో అన్నారు. 2025 ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రాధాన్యతను సంతరించుకుందని, ఈ ఏడాది డిసెంబరు వరకు సహకార సంఘాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి దాసరి అలంకార్, రాష్ట్ర సహకార యూనియన్ విద్యాధికారి భోజరంగరాజు, కేడీసీసీ బ్యాంకు సూపర్‌వైజర్ శివనాగరాజు, సంఘ ముఖ్య కార్యనిర్వాహణాధికారి తోట బాలకృష్ణ, మండలంలోని పీఏసీఎస్‌ల ముఖ్య కార్యనిర్వాహణాధికారులు, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీసీవో చంద్రశేఖరరెడ్డి

మంటాడ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు 10 నుంచి

పమిడిముక్కల, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మంటాడలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 10 నుంచి 14వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యుడు అగస్త్యరాజ రామమోహనరావు, కార్యనిర్వహణాధికారి ఆర్ మాదవీలత తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిత్యపూజలు, కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

బాలికలకు వక్తృత్వ పోటీలు

గుడ్లవల్లేరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ఉమెన్ ఎంపవర్మెంట్ వారోత్సవాల్లో భాగంగా గుడ్లవల్లేరు పోలీసుల ఆధ్వర్యంలో అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో బాలికలకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బాలికలు, మహిళలు వారి విజయాలు, మహిళల భద్రత, వారిపై జరుగుతున్న అఘాయిత్యాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వాలు చేపడుతున్న రక్షణ వంటి అంశాలపై బాలికలు చక్కని ప్రసంగాలు చేశారు. కార్యక్రమంలో మహిళా పోలీసులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : సీడీపీవో


సమావేశంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ శివనాగమణి

పామర్రు, మార్చి4(ఆంధ్రజ్యోతి): మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతులయ్యేందుకు చక్కటి పోషకాహారం తీసుకోవడంతోపాటు క్రమం తప్పకుండా వ్యాయామం, యోగా చేయాలని పామర్రు ఐసీడీఎస్ అధికారిణి సి.భానుశ్రీ పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం హెల్దీ ఉమెన్ - హ్యాపీ ఉమెన్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ విజయకుమారి మాట్లాడుతూ మహిళలు మంచి పోషకాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉండగలుగుతారన్నారు. ముఖ్యంగా నిత్యం తీసుకునే ఆహారంలో ఉదయం బెల్లం, దాల్చినచెక్క వేసిన హెర్బల్ టీ తీసుకోవడం మంచిదన్నారు. దీనిద్వారా శరీరంలో రోగనిరోధకశక్తి పెరుగుతుందని వివరించారు. అదేవిధంగా జంకుఫుడ్‌లకు దూరంగా ఉంటూ బ్రేక్ ఫాస్ట్‌లో తాజాపండ్లు తీసుకుంటే చాలా మంచిదని ఆమె వివరించారు. అంగన్వాడీలనిర్వహకులు కె ఆరుణ, రమణకుమారి, విజయలక్ష్మి, ప్రమీలరాణి తదితరులు పాల్గొన్నారు.

పెదపారుపూడి: పెదపారుపూడి మండలం వానపాముల-2 అంగన్వాడీ కేంద్రంలో మార్చి 1 నుంచి 8వరకు జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా సూపర్‌వైజర్ ఎం.శివనాగమణి ఆధ్వర్యంలో హెల్దీ ఉమెన్ - హ్యాపీ ఉమెన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలందరూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని, అలా ఉంటేనే కుటుంబం మొత్తం సంతోషంగా, ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. మహిళలందరూ అన్ని రంగాలలోనూ ముందుండాలని తెలిపారు. మహిళలందరూ ఇంటా, బయట తమవంతు కృషి చేస్తున్నారన్నారు. అలాగే యలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏఎస్ఐ ప్రకాశరావు మహిళల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

గుడివాడ, మార్చి 4(ఆంధ్రజ్యోతి) : ఈ నెల 14వ తేదీ నిర్వహించనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ పిలుపునిచ్చారు. స్థానిక ఆంజనేయపేటలోని జనసేన నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మజ్జి శ్రీనివాసరావు, వేమూరి త్రినాథ్, సాయన రాజేష్, సాయికృష్ణ, వెంకట్రావు, షరీఫ్, రామిశెట్టి మురళీ, దుర్గారావు,పూర్ణ, నాని, నవీన్, వెంకటేష్, రాజేష్, విశ్వేశ్వరరావులు పాల్గొన్నారు.

పామర్రు : జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సారధ్యంలో ఈనెల 14న పిఠాపురంలో నిర్వహించే జనసేన పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని పామర్రు నియోజకవర్గ జేఎస్‌పీ ఇన్‌ఛార్జి తాడిశెట్టి నరేష్ ఆపార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గం నుంచి జనసైనికులు, వీరమహిళలు, పవన్‌కల్యాణ్ అభిమానులు ప్రతిఒక్కరూ సభకు హాజరయ్యేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ ఎంపీటీసీ కూనపరెడ్డి సుబ్బారావు, సింహాద్రి క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్

స్పోర్ట్స్‌ఫెస్ట్‌లో గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రతిభ


విజేతలతో ప్రిన్సిపాల్, పీడీలు

గుడ్లవల్లేరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : జాతీయస్థాయి స్పోర్ట్స్ ఫెస్ట్‌లో శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విజయాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణకుమార్ పేర్కొన్నారు. ఎస్ఆర్ఎంపీ యూనివర్సిటీలో నిర్వహించిన జాతీయ స్థాయి స్పోర్ట్స్‌ఫెస్ట్‌లో తమ విద్యార్థినులు మహిళా విభాగంలో వాలీబాల్, కబడ్డీపోటీల్లో ప్రథమస్థానం సాధించారన్నారు. పురుషుల, మహిళల కంబైన్డ్ చెస్‌లో ప్రథమ స్థానం, పురుషుల విభాగం కబడ్డీలో ద్వితీయ స్థానం సాధించారన్నారు. హైదరాబాద్‌లో నారాయణమ్మ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వారు నిర్వహించిన జాతీయ ఫెస్ట్‌లో మహిళా విభాగంలో ఖోఖోలో ద్వితీయ స్థానం సాధించారని ఆయన తెలిపారు. విజేతలను, వారికి శిక్షణ ఇచ్చిన వ్యాయామోపాధ్యాయులు ఎం.శివశంకర్, జి.వెంకటేష్, డి.పూజితలను యాజమాన్యం, వైస్ ప్రిన్సిపాల్ పి.కోదండరామారావు, ఎంఆర్ సీహెచ్ శాస్త్రి, సలహాదారులు పి.రవీంద్రబాబు, వివిధ విభాగాధిపతులు అభినందించారు.

బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక

కూచిపూడి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): కృష్ణాజిల్లా కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన పీఎం మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ మొవ్వ క్రీడా మైదానంలో మధ్యాహ్నం 3 గంటలకు ఉమ్మడి కృష్ణాజిల్లా సబ్ జూనియర్స్ బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక జరుగుతుందని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ అప్పికట్ల రామారావు తెలియజేశారు. ఈ సెలక్షన్స్‌లో పాల్గొనవలసిన వారు 30.3.2009 తరువాత జన్మించి ఉండాలని, బరువు 55 కేజీల లోపు ఉండాలని తెలిపారు. పాల్గొనే క్రీడాకారులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డులతో 7వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు రిపోర్టు చేయవలసిందిగా తెలిపారు. పూర్తి సమాచారం కోసం ఫోన్ నెంబర్లు 9704063555, 9398268313కి సంప్రదించాలని కోరారు.

రెండో రోజుకు గంగానమ్మతల్లి జాతర

పామర్రు,మార్చి4(ఆంధ్రజ్యోతి):పామర్రు గ్రామదేవతగా భక్తులచే పూజలందుకుంటున్న గంగానమ్మతల్లి జాతర మహోత్సవం మంగళవారం రెండోరోజుకు చేరుకుంది. సన్నాయి మేళతాళాలతో అమ్మవారిఘటం, పోతురాజుగెడలకు ప్రతీ ఇంటా భక్తులు పసుపు, వేపాకులు కలిపిన నీటిని అమ్మవారి ఉత్సవమూర్తుల పాదల వద్ద పోసి ఘణసారుల ఆశీర్వచనాలు పొందారు. అనంతరం అమ్మవారి గ్రామసంచారం జమ్మిచెట్టుసెంటర్ గ్రంథాలయబజారు, ఫైర్‌స్టేషన్ ప్రాంతం, ఏనుగుతతొండం గట్టు తదితర ప్రాంతాల్లో కొనసాగింది. అమ్మవారిఘటంలో భక్తు లు చలిదినైవేద్యాలు సమర్పించి పసుపు, కుంకుమలతో ఓలలాడారు. ఎక్కువమంది మహిళలకు పూనకాలు రావడంతో నిమ్మకాయ, కొబ్బరిటెంకాయలను కొట్టి వాళ్లను శాంతపరిచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై రాజేంద్రప్రసాద్ ఆలయ కమిటీ సారధ్యంలో పోలీస్ బందోబస్తునిర్వహించారు.

మినుము తీత పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న ఏడీఏ రమాదేవి

గుడివాడ రూరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): గుడివాడ మండలంలో మినుము తీత పనులు కొనసాగుతున్నట్లు ఏడీఏ నిమ్మగడ్డ రమాదేవి అన్నారు. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని లింగవరం గ్రామంలో నిర్వహించారు. ఏడీఏ మినప తీత పనులను పొలాల్లోకి వెళ్లి పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. ఎకరాకు ఎన్ని క్వింటాళ్లు దిగుబడి వస్తుందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంత ఖర్చు అవుతుందన్న విషయమై ఏడీఏతో రైతులు తమ విషయాలను చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖర్చులు తగ్గించుకోవాలని తెలిపారు. సరిపడా కూలీలను పెట్టుకోవాలని సూచించారు. త్వరగా అయిపోతుందన్న ఉద్దేశ్యంతో ఎక్కువ మంది కూలీలను పెట్టుకోవటం ద్వారా నష్టమే కానీ లాభం ఉండదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో బోలెం అనంతలక్ష్మి, మండలి విస్తరణాధికారిణి టి.అనిత, లింగవరం రైతులు తదితరులు పాల్గొన్నారు.

వీకేఆర్ ఫెస్ట్-2025కు విశేష స్పందన

గుడివాడ, మార్చి 4(ఆంధ్రజ్యోతి) : స్థానిక వీకేఆర్ అండ్ వీఎన్‌బీ ఇంజినీరింగ్ కళాశాలలో వీకేఆర్ ఫెస్ట్-2025కు విశేష స్పందన లభిస్తుంది. మంగళవారం ఫెస్ట్-2025ను లియో గ్లోబల్ ఓవర్సీస్ క్లయింట్ రిలేషన్‌షిప్ మేనేజర్ గోగినేని అబ్బయ్య చౌదరి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మొదటి రోజు పేపర్, పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నికల్ క్విజ్‌లకు అనూహ్య స్పందన లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌హెచ్‌వీ ప్రసాదరావు తెలిపారు. ఫెస్ట్‌లో విద్యార్థులు ఫుడ్, ఆటపాటలు, వినోదం, సాహసకృత్యాలకి సంబంధించిన స్టాళ్లను ఏర్పాటుచేశారు. ఫెస్ట్‌లో పలు ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థులతో పాటు ఎమ్‌టెక్, ఎంబీఏ విద్యార్థులు పాల్గొన్నారు. ఫెస్ట్‌లో కళాశాల కార్యదర్శి వేములపల్లి కోదండ రామయ్య, అకడమిక్ డైరెక్టర్ బి.కల్యాణ్ కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.


జ్యోతిని వెలిగిస్తున్న గోగినేని అబ్బయ్యచౌదరి

ఆర్‌అండ్‌బీ సీఈని కలిసిన విక్కుర్తి

అవనిగడ్డ : అవనిగడ్డ - కోడూరు ఆర్ అండ్ బి రహదారి సమస్యను వెంటనే పరిష్కరించాలని పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ ఆర్ అండ్‌బీ చీఫ్ ఇంజనీర్ నయీముల్లాను కలిసి విజ్ఞప్తి చేశారు. రహదారి పనులు నిలిచిపోవటంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను విక్కుర్తి వివరించారు. సాధ్యమైనంత త్వరలో రహదారి పనులు పూర్తి చేయిస్తానని సీఈ నయీముల్లా హామీ ఇచ్చారని విక్కుర్తి శ్రీనివాసరావు తెలిపారు.

పురుగు మందు తాగి మహిళ మృతి

గుడివాడ రూరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): తట్టివర్రు గ్రామానికి చెందిన నగుళ్ల రాఘవమ్మ (65) తన కొడుకు నగుళ్ల సత్యనారాయణ వద్ద పక్క పోర్షన్‌లో నివాసం ఉంటుంది. కాగా ఆమెకు చెందిన 8 సెంట్ల స్థలాన్ని ఆమె అమ్ముకునే ప్రయత్నం చేయగా, ఆమె కొడుకు సత్యనారాయణ, కోడలు లక్ష్మీ, మనుమడు గంగాధరరావు అడ్డుకుని ఆమెను మానసికంగా వేధించారు. దీంతో ఆమె మనస్తాపానికి గురై మంగళవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో పురుగుమందు తాగి ఆత్మహత్యా యత్నం చేసింది. కుటుంబ సభ్యులు గమనించి ఆమెను చికిత్స నిమిత్తం గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై చంటిబాబు తెలిపారు.

ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలకు సిద్ధం


రాజరాజేశ్వరస్వామి ఆలయం

గుడ్లవల్లేరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : రాజరాజేశ్వరీ సమేత రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠా ఉత్సవాలు పెసరమిల్లి గ్రామంలో మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజైన మంగళవారం శాలాప్రదక్షిణ, భూతబలి, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ఆరాధన, అంకురార్పణ, అగ్నిప్రతిష్ఠాపన, ధ్వజారోహణ , మూలమంత్ర, మూర్తి, ఆవరణహోమం, జలాధివాసం, క్షీరాదివాసం కార్యక్రమాలను వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. 5వతేదీ బుధవారం విఘ్నేశ్వరపూజ, వాస్తుపూజ, వాస్తుహోమం, వాస్తుబలి, బింబ శుద్ధి, ధాన్యాదివాసం, పంచశయ్యాదివాసము నిర్వహించనున్నారు. 6వతేదీ గురువారం ఉదయం 11:38గంటలకు రాజరాజేశ్వరీ సమేత రాజరాజేశ్వర స్వామి నూతన ఆలయ, ధ్వజ, శిఖర, విగ్రహ, యంత్ర, నవగ్రహ మండపం, సాయిబాబా ఆలయ విగ్రహ ప్రతిష్ఠలు నిర్వహించనున్నామని కార్యక్రమ నిర్వాహణా కమిటీ తెలిపింది.

చిరస్మరణీయుడు ప్రదీప్ : మండలి

అవనిగడ్డ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : అవయవదానంతో ఎనిమిది మంది జీవితాల్లో వెలుగులు నింపిన ప్రదీప్ చిరస్మరణీయుడని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బచ్చు ప్రదీప్ కుటుంబాన్ని మంగళవారం ఆయన పరామర్శించారు. ప్రదీప్ కుటుంబసభ్యులు చూపించిన చొరవ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి కావాలన్నారు.

విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణ

మోపిదేవి : ఆకుకూరలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కోసూరువారిపాలెం గ్రామ మహిళలకు శిక్షణా నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.సుధారాణి ఆకుకూరల్లో లభించే పోషకాలు, ఆరోగ్య ప్రయోజనాలను సమగ్రంగా వివరించారు. సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ రేవతి, డాక్టర్ వెంకటలక్ష్మి, ల్యాబ్ టెక్నిషియన్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

రేషన్ డీలర్‌పై కేసు నమోదు

నాగాయలంక, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : విజిలెన్స్ సీఐ ఎండి అమర్ నేతృత్వంలోని బృందం పర్రచివర పంచాయతీ పరిధిలోని పెద గొడపాలెం 25వ నెం బరు రేషన్‌షాపులో మంగళవారం ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. రేషన్‌షాపులో 621 కిలోల బియ్యం వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించి డీలర్ తాతా నాగమల్లేశ్వరిపై కేసు నమోదు చేసినట్లు పీడీఎస్ డీటీ కాశిం తెలిపారు.

ఆలపాటి విజయంతో కూటమి నేతల సంబరాలు


సమావేశంలో మాట్లాడుతున్న కూటమి నాయకులు

గుడివాడ, మార్చి 4(ఆంధ్రజ్యోతి) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ప్రజావేదికలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఆలపాటికి మద్దతుగా నిలిచి ఏకపక్ష విజయాన్ని అందించారన్నారు.

గుడివాడ నియోజకవర్గం నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీకూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఐదువేల మెజార్టీ వచ్చిందని, కూటమి పాలనపై ప్రజలకు నమ్మకమే ఆలపాటిని గెలిపించిందని కూటమి నాయకులు పేర్కొన్నారు. స్థానిక ప్రజావేదికలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జీలు మాట్లాడారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్, జనసేన ఇన్‌చార్జ్ శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్లు దుర్గారావు, కృష్ణారావు, రామకృష్ణ, పాల్గొన్నారు.

గుడివాడ : వైసీపీ మద్దతును ప్రకటించడంతోనే మూడుసార్లు ఎమ్మెల్సీగా గెలిచిన కె.ఎస్ లక్ష్మణరావు దారుణంగా ఓటమి చెందారని వెంకటరాఘవాపురం సర్పంచ్ కాకరాల సురేష్ అన్నారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని తన స్వగృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

రాష్ట్రంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ, రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్‌టీయూ బలపరిచిన జి.శ్రీనివాసులనాయుడు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, పి.రాజశేఖర్‌లను అఖండమైన మెజార్టీతో గెలిపించిన ఉద్యోగ, ఉపాధ్యాయ, పట్టభద్రులకు ఎస్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.చంద్రశేఖర్ ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం స్థానిక ఎస్‌టీయూ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రసాద్, జిల్లా శాఖ అధ్యక్షులు పి.వి.ఎన్.డి ప్రసాద్, పట్టణ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కె.జె డానియేల్, ఆర్.మోహనరావు, ఐ.అరవింద్, శ్రీను, ప్రసాద్ పాల్గొన్నారు.

పామర్రు: స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మండల టీడీపీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర ఎన్టీఆర్ చిత్రపటానికి కూటమిశ్రేణులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆలపాటి విజయోత్సవ సంబరాలు చేశారు. కూటమిశ్రేణులకు స్వీట్లు పంపిణీ చేశారు.కృష్ణాడెల్టా వైస్‌చైర్మన్ గణేష్, శ్రీనివాసరావు, రామాంజనేయులు, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

కూచిపూడి:ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం సాధించటం పట్ల మొవ్వ, కూచిపూడి గ్రామాల్లో కూటమి నేతలు సంబరాలు జరుపుకున్నారు. టపాసులు పేల్చి మిఠాయిలు పంచారు. పార్టీ నేతలు పూర్ణచంద్రరావు, తులసీదాస్, శ్రీకృష్ణ, మండవ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



GOLD FINANCE
బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999
AJB-209309

WANTED
విజయవాడ మరియు తాడేపల్లిలో స్త్రీ/పురుషులు సెక్యూరిటీ గార్డ్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్, ఆయాలు కావలెను. సంప్రదించండి : ✆ 82978 71278
AJB- 209363

FLATS FOR SALE
న్యూలాంచింగ్ ఆఫర్ ఓపెన్ ఫ్లాట్స్, డూప్లెక్స్ విల్లాస్ విజయవాడ నడిబొడ్డున బందరురోడ్, తాడిగడప ఐస్‌క్రీమ్ ఫ్యాక్టరీ దగ్గర, తారురోడ్డు ఫేసింగ్ 133, 150, 200 గం. ఫ్లాట్స్ గ 27,500/- 3 BHK విల్లా 85 లక్షల నుంచి బ్యాంక్‌లోన్ Hyma Prasad ✆ 99596 45468
AJB- 519

ONE SITTING
Discontinued or ఫెయిలైన విద్యార్థులకు సం॥లో పాస్ అయ్యే అవకాశం. 10th / Inter / Degree / PG / Diploma/ B.Tech/ LLB / Certificate Courses, UGC Regd. Universities, Sri Sai Education, Kadapa, Cell : 98855 11226
AJC-224641

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి





ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09737, 99854 11610

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	110, 119, 130
చికెన్ విత్ స్కిన్	210
చికెన్ స్కిన్‌లెస్	220

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ.430

జనసేన ఆవిర్భావ సభను జయప్రదం చేయాలి

అవనిగడ్డ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : పిఠాపురంలో ఈనెల 14వ తేదీన జరుగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పార్టీ నేతలు, కార్యకర్తలను కోరారు. మంగళవారం రాత్రి ఆయన తన కార్యాలయంలో జనసేన పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ఆవిర్భావ సభ విజయవంతం చేయాలని కోరారు. పార్టీ నేతలు మత్తి వెంకటేశ్వరరావు, రాయపూడి వేణుగోపాలరావు, కొండవీటి సునీత, గుడివాక శేషుబాబు, మర్రే గంగయ్య, సిద్ధినేని అశోక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



అవనిగడ్డలో కేక్ కట్ చేసి సంబరాలు చేస్తున్న కూటమి నాయకులు

ఆలపాటి విజయం చారిత్రకం

● టీడీపీ నేతలు వేదవ్యాస్, గోపీచంద్ ● అంతటా విజయోత్సవం

మచిలీపట్నం టౌన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ఆలపాటి రాజేంద్రప్రసాద్ సాధించిన విజయం చారిత్రాత్మకమని మాజీ డిప్యూటీ స్పీకర్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. ఆలపాటిని కలసి వచ్చిన అనంతరం మంగళవారం విలేకరులతో మాట్లాడారు. పట్టభద్రులు ప్రభుత్వ తీరుకు పట్టం కట్టారన్నారు. తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల శాసనమండలి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయం సాధించడం ఒక శుభపరిణామమన్నారు. శిడింబి అగ్రహారంలో కూటమి నాయకులు విజయోత్సవ సభ నిర్వహించి మిఠాయిలు పంచారు. సీనియర్ టీడీపీ నేత గొర్రెపాటి గోపీచంద్, గడ్డం రాజు, ధూళిపాళ శ్రీరామచంద్ర మూర్తి, బుల్లెట్ ధర్మారావు, పి.వి.ఫణికుమార్, గంజాల రవికుమార్, కొనకళ్ల భానుప్రసాద్, జన్ను నాగరాజు, సూరిశెట్టి హరికృష్ణ, విన్నకోట సుబ్బారావు, దాసరి శంకరరావు తదితరులు పాల్గొన్నారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు పట్టభద్రులు ఓటు వేసి కూటమి ప్రభుత్వానికి మరోసారి మద్దతు తెలిపారని తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ అన్నారు. ఆలపాటి విజయంతో మరోసారి వైసీపీ తుడిచిపెట్టుకుపోయిందని మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అన్నారు. ఇలియాస్ పాషా, కాంతారావు, గనిపిశెట్టి గోపాల్, మరకాని పరబ్రహ్మం, బొడ్డు నాగరాజు, దేవరపల్లి అనిత, లంకిశెట్టి నీరజ, కరెడ్ల సుశీల, పాలపర్తి పద్మజ మాట్లాడారు. **పెడన రూరల్** : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘనవిజయం సాధించటంతో కూటమి నాయకులు విజయోత్సవం నిర్వహించారు. జడ్పీటీసీ అర్జా నగేష్, శీరం ప్రసాద్, పంచకర్ల సురేష్, ఊచ వెంకయ్య పాల్గొని మిఠాయిలు పంచారు. **అవనిగడ్డ** : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన, బీజేపీ బలపర్చిన టీడీపీ అభ్యర్థులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, పేరాబత్తుల రాజశేఖరంలు భారీ మెజార్టీతో విజయం సాధించటంతో అవనిగడ్డలో కూటమి నేతలు సంబరాలు నిర్వహించారు. కొల్లూరి వెంకటేశ్వరరావు, గుడివాక శేషుబాబు, తుంగల వెంకటగిరి, రాజనాల వీరబాబు, కటికల వసంత్, బచ్చు రఘునాథ్, దాసినేని శ్రీనివాసరావు, శోభిల ఏడుకొండలు, సిద్ధినేని అశోక్ నాయుడు, బండే రాఘవ, మండలి శివప్రసాద్, మండలి రామ్మోహనరావు, మెగావత్ గోపి, కూనపరెడ్డి చంద్రశేఖర్, బచ్చు రఘునాథ్, మెండు శివాజీ, యలవర్తి చిన్నా, షేక్ బాబావలి తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి** : పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఆలపాటి రాజా అఖండ విజయం సాధించటం పట్ల చల్లపల్లిలోని టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఏటీఎం సెంటరులో స్వీట్లు పంచి సందడి చేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర నేత రావి చిట్టి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు మోర్ల శివ, టీడీపీ నేతలు షేక్ సిలార్, కోట పద్మావతి, బావిశెట్టి కనకదుర్గ, నజరానా, బెల్లంకొండ పోతురాజు పాల్గొన్నారు.

కనపర్తి శుభాకాంక్షలు

అవనిగడ్డ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వంపై నమ్మకంతో పట్టభద్రులంతా ఆలపాటికి మద్దతుగా నిలవటంతో ఆయన 82 వేలకుపైగా ఓట్ల ఆధిక్యతను సాధించారన్నారు. ఆలపాటి విజయం కోసం కృషి చేసిన కూటమి నేతలు, కార్యకర్తలకు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.





జిల్లా కోర్టు సెంటర్‌లో ఆక్రమణలు తొలగిస్తున్న మునిసిపల్ సిబ్బంది, బస్టాండ్ పక్కన ఆక్రమణలు తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్



మార్కింగ్ చేస్తున్న అధికారులతో మాట్లాడుతున్న లంకా సూరిబాబు

కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

(ఆంధ్రజ్యోతి - మచిలీపట్నం టౌన్)

మచిలీపట్నం నగరంలో 30 ఏళ్లుగా డ్రెయిన్లను యధేచ్ఛగా ఆక్రమించి, శాశ్వత భవనాలు నిర్మించి వ్యాపారాలు చేస్తున్న నిర్మాణాలు, బడ్డీ కొట్లను నగరపాలక సంస్థ అధికారులు నిర్విరామంగా తొలగిస్తున్నారు. ఆక్రమణలతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య, ము రుగు సమస్య, ప్రజారోగ్యానికి భంగం కలగడం, రహదారి ప్రమాదాలు, మున్సిపల్ ఆదాయానికి గండి వంటి సమస్యలు నెలకొన్నాయి. బందరు పోర్టు నిర్మాణం నేపథ్యంలో ఆక్రమణల తొలగింపు అనివార్యంగా కన్పించింది. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రావడంతోనే మంత్రి రవీంద్ర బందరు అభివృద్ధిపై దృష్టిపెట్టారు. కమిషనర్‌గా వచ్చి బాపిరాజు కూడా తనదైన శైలిలో ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టారు. దీంతో ఇప్పటికే లక్ష్మీటాకీస్ సెంటర్, జిల్లా పరిషత్ సెంటర్, జిల్లా కోర్టు సెంటర్, బస్టాండ్ సెంటర్, రేవతీసెంటర్, జిల్లా రిజిష్ట్రార్ కార్యాలయం, రాజీవ్‌నగర్ ప్రాంతాల్లో గత 20 రోజులుగా తొలగిస్తూనే ఉన్నారు. ఆక్రమణలు తొలగించడం వల్ల డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడే అవకాశాలు ఏర్పడ్డాయి. మంత్రి కొల్లు రవీంద్ర తీసుకున్న నిర్ణయానికి మునిసిపల్ అధికారులు తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు ఎక్స్‌కవేటర్లు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలతో నిరంతరం పనిచేస్తూనే ఉన్నారు. మునిసిపల్ అధికారులు, ఆక్రమణదారుల మధ్య తరచూ వివాదాలు ఏర్పడుతున్నాయి. అయినప్పటికీ వాటిని తోసిపుచ్చి ఆక్రమణలు తొలగించే కార్యక్రమం కొనసాగిస్తున్నారు. మునిసిపల్ అధికారులకు ఒక సవాలుగా మారినప్పటికీ మచిలీపట్నాన్ని సుందర మచిలీపట్నంగా తీర్చిదిద్దేందుకు వెనుకాడటం లేదు. మంత్రి కొల్లు రవీంద్ర సంకల్పబలం, ఆశయాలకు అనుగుణంగా మునిసిపల్, రెవెన్యూ, సర్వేశాఖల అధికారులు ఆక్రమణలు తొలగించడం ఉద్యమంలా చేపట్టారు. ఆంధ్రజ్యోతిలో పలు పర్యాయాలు ఆక్రమణలపై కథనాలు వచ్చాయి. ఆక్రమణల తొలగింపుపై విద్యావేత్తలు, సీనియర్ సిటిజన్లు, న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మచిలీపట్నానికి మళ్ళీ పూర్వ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం మచిలీపట్నం నగరంలోని ఆక్రమణలను పెద్ద ఎత్తున తొలగించడం హర్షణీయమని వ్యాపార ప్రముఖుడు పరసా నరేంద్ర పేర్కొన్నారు.

మరో ఆరు వారాలు కొనసాగిస్తాం :

● కమిషనర్ బాపిరాజు

ఇప్పటి వరకు ప్రధాన రహదారుల పక్కన ఉన్న ఆక్రమణలు తొలగించాం. ఇకపై 30 అడుగుల రోడ్ల పక్కన ఉన్న మార్జిన్లను, ఫుట్‌పాత్‌లు, డ్రెయిన్లపై ఉన్న ఆక్రమణలను తొలగించే కార్యక్రమం చేపడుతున్నాం. ఏ విధమైన రాజకీయ ఒత్తిడులకు లొంగడం లేదు.

80 అడుగులకు రోడ్డు విస్తరణ

● నష్టపోయిన వారికి బాండ్లు

మచిలీపట్నం టౌన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం సుందరీకరణలో భాగంగా మూడు స్తంభాల సెంటర్ నుంచి రైల్వేస్టేషన్ వరకు ఉండే రోడ్డును 80 అడుగుల కవిస్తరించే కార్యక్రమానికి మంగళవారం శ్రీకారం చుట్టారు.

మూడు స్తంభాల సెంటర్ వరకు జాతీయ రహదారి ఉంది. అక్కడ నుంచి నగరంలోకి ప్రవేశించే రహదారి కుచించుకుపోయి ట్రాఫిక్ సమస్య జటిలంగా మారింది. దీంతో 80 అడుగులకు రోడ్డు విస్తరణ కార్యక్రమం చేపట్టారు. చాలా కాలంగా ఈ రోడ్డు విస్తరణపై అధికారులు మల్లగుల్లాలు పడ్డారు.

ఏళ్లు గడుస్తున్నా రోడ్డు విస్తరణ కార్యక్రమం కార్యరూపం దాల్చలేదు. ఈ నేపథ్యంలో మంత్రి కొల్లు రవీంద్ర ఇటీవల వ్యాపారవేత్తలు, సీనియర్ సిటిజన్లు, నగరాభివృద్ధిని ఆకాంక్షించే పెద్దలతో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కొందరు వ్యాపారులు తమ షాపులు పోతే నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. మచిలీపట్నంలో జిల్లా కోర్టు సెంటర్ నుంచి జిల్లా పరిషత్ సెంటర్ వరకు, కోనేరుసెంటర్‌లో పలు షాపులను రోడ్డు విస్తరణ కార్యక్రమంలో తొలగించారు. నష్టపోయిన షాపు యజమానులకు ఏ విధమైన నష్టపరిహారం ఇవ్వలేదు. ప్రస్తుతం రోడ్డు విస్తరణకు సహకరించిన వారికి, తొలగించిన షాపుల యజమానులకు బాండ్లు ఇస్తామని మంత్రి రవీంద్ర హామీ ఇచ్చారు. దీంతో వ్యాపారులు రోడ్డు విస్తరణ కార్యక్రమానికి అవరోధం కల్పించడం లేదు. మంగళవారం రోడ్ల విస్తరణ కార్యక్రమంలో భాగంగా యర్రరంగుతో మార్కింగ్ చేసే కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో మాజీ డిప్యూటీ మేయర్ లంకా సూరిబాబు అధికారులతో చర్చలు జరిపారు. నష్టపోయిన ఆస్తికి బేరీజు వేసి బాండ్లు ఇస్తామని మునిసిపల్ కమిషనర్ బాపిరాజు వెల్లడించారు.

చిరస్మరణీయుడు ప్రదీప్ : మండలి

అవనిగడ్డ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : అవయవదానంతో ఎనిమిది మంది జీవితాల్లో వెలుగులు నింపిన ప్రదీప్ చిరస్మరణీయుడని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బచ్చు ప్రదీప్ కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. ప్రదీప్ కుటుంబసభ్యులు చూపించిన చొరవ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి కావాలన్నారు.

కోడూరు రహదారి సమస్యపై ఆర్ అండ్ బీ సీఈని కలిసిన విక్కుర్తి



అవనిగడ్డ, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : అవనిగడ్డ - కోడూరు ఆర్ అండ్ బి రహదారి సమస్యను వెంటనే పరిష్కరించాలని పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ నయీముల్లాను కలిసి విజ్ఞప్తి చేశారు. రహదారి పనులు నిలిచిపోవటంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను విక్కుర్తి వివరించారు. సాధ్యమైనంత త్వరలో రహదారి పనులు పూర్తి చేయిస్తానని సీఈ నయీముల్లా హామీ ఇచ్చారని విక్కుర్తి శ్రీనివాసరావు తెలిపారు.



ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999
AJB-209309

WANTED
విజయవాడ మరియు తాడేపల్లిలో స్త్రీ/పురుషులు సెక్యూరిటీ గార్డ్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్, ఆయాలు కావలెను. సంప్రదించండి : ✆ 82978 71278
AJB- 209363

FLATS FOR SALE
న్యూలాంచింగ్ ఆఫర్ ఓపెన్ ఫ్లాట్స్, డూప్లెక్స్ విల్లాస్ విజయవాడ నడిబొడ్డున బందరురోడ్, తాడిగడప ఐస్‌క్రీమ్ ఫ్యాక్టరీ దగ్గర, తారురోడ్డు ఫేసింగ్ 133, 150, 200 గం. ఫ్లాట్స్ గ 27,500/- 3 BHK విల్లా 85 లక్షల నుంచి బ్యాంక్‌లోన్ Hyma Prasad ✆ 99596 45468
AJB- 519

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ONE SITTING
Discontinued or ఫెయిలైన విద్యార్థులకు సం॥లో పాస్ అయ్యే అవకాశం. 10th / Inter / Degree / PG / Diploma/ B.Tech./ LLB / Certificate Courses, UGC Regd. Universities, Sri Sai Education, Kadapa, Cell : 98855 11226
AJC-224641

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ॥ 220/- కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464 తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737





డాక్టర్ ప్రతిభకు సత్కారం

మచిలీపట్నం టౌన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా మహిళా దంత వైద్యుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్రముఖ దంతవైద్యురాలు డాక్టర్ ఏ. ప్రతిభను ఘనంగా సత్కరించారు. డాక్టర్ ఉషాకాంతి, రావి యువరాజ్, శ్రీనివాస్, శారద, అజిత, సంపత్, లక్ష్మి, రామకృష్ణ పాల్గొన్నారు.

విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్షణ

మోపిదేవి : ఆకుకూరలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కోసూరువారిపాలెం గ్రామ మహిళలకు శిక్షణా నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.సుధారాణి ఆకుకూరల్లో లభించే పోషకాలు, ఆరోగ్య ప్రయోజనాలను సమగ్రంగా వివరించారు. సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ రేవతి, డాక్టర్ వెంకటలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

రేషన్ డీలర్‌పై కేసు నమోదు

నాగాయలంక, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : విజిలెన్స్ సీఐ ఎండి అమర్ నేతృత్వంలోని బృందం పర్రచివర పంచాయతీ పరిధిలోని పెద గౌడపాలెం 25వ నెం బరు రేషన్‌షాపులో మంగళవారం ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. రేషన్‌షాపులో 621 కిలోల బియ్యం వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించి డీలర్ తాతా నాగమల్లేశ్వరిపై కేసు నమోదు చేసినట్లు పీడీఎస్ డీటీ కాశిం తెలిపారు.

యాదవ సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి : పల్లపాటి

మచిలీపట్నం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : యాదవ సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలని జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు పల్లపాటి వెంకట్రావ్ కోరారు. మచిలీపట్నంలోని యాదవ సంఘం కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశం నిర్వహించారు. **పెడన** : యాదవ సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలని పెడన నియోజకవర్గ యా దవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గంగుమోలు శివన్నారాయణ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు విజ్ఞప్తి చేశారు. పెడనలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. యాదవ సంఘ నాయకులు పుట్టి కృష్ణప్రసాద్, కన్నెకోటి సాయికిరణ్, చేవూరి విజయకుమార్ పాల్గొన్నారు.

ఖాతాదారులకు సప్తగిరి బ్యాంకు అత్యుత్తమ సేవలు

ఘంటసాల, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ఖాతాదారులకు అత్యుత్తమ సేవలను అందిస్తున్నట్లు సప్తగిరి గ్రామీణ బ్యాంకు గుడివాడ రీజినల్ ఆఫీస్ ఎఫ్ఎల్‌సీ కె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. వి.రుద్రవరం గ్రామానికి చెందిన తూము శేఖర్ బాబు ఇటీవల మృతి చెందగా, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పాలసీ కలిగి ఉన్న అతడికి బీమా పరిహారంగా రూ.2 లక్షలను భార్య గోవర్ధనకు అందజేశారు. గొర్రెపాటి వెంకట రామకృష్ణ, అహోబలరావు, అయినపూడి విజయకుమార్, గొర్రెపాటి శ్రీనివాస్, వడ్లమూడి వెంకట కృష్ణారావు, జంజనం శ్రీధర్, బ్యాంక్ ఉద్యోగులు సతీష్, హరిత, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జోశ్యులవారితోట రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠా పూజలు 7 నుంచి



మచిలీపట్నం టౌన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : జోశ్యులవారితోటలో పునర్నిర్మించిన రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు ఈనెల 7వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని కమిటీ తెలిపింది. 7వ తేదీ ఉదయం 9 గంటలకు మూలవిరాట్‌లు, ఉత్సవ మూర్తుల ఊరేగింపు, 8వ తేదీ విగ్రహాలకు సంప్రోక్షణ, 9న విశేష హోమాలు, 10వ తేదీ ఉదయం 9 గంటలకు విగ్రహ ప్రతిష్ఠ అన్నదానం జరుగుతాయని కమిటీ నాయకులు తెలిపారు..

